# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
04-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 283
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam




### కారాగారాల్లో కుల వివక్ష సరికాదు

కులం ఆధారంగా పనుల కేటాయింపు వద్దు

జైళ్ల నిబంధనలు మార్చాలని సుప్రీం తీర్పు

7

# రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్




11.72 లక్షల మందికి రూ.2,028 కోట్ల చెల్లింపు

పరిమితి వల్ల గరిష్ఠంగా దక్కేది రూ.17,951

రూ.లక్ష కోట్లతో 2 వ్యవసాయ పథకాలు

వంట నూనెల జాతీయ మిషన్‌కు రూ.10వేల కోట్లు

ఐదు భాషలకు ప్రాచీన భాష హోదా..

చెన్నై మెట్రో విస్తరణ

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 :** రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (పీఎల్బీ) రూపంలో చెల్లించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీంతో సహా పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. 11.72 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు రూ.2,028.57 కోట్ల మొత్తం పీఎల్బీగా అందనుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. ట్రాక్ మెయింటెనర్లు, లోకో పైలట్లు, గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బందికి బోనస్ లభిస్తుందని చెప్పారు. పని తీరును మెరుగుపరిచేలా ఉద్యోగుల్ని ప్రోత్సహించడానికి బోనస్ చెల్లింపు ఉపయోగపడుతుందన్నారు. (బోనస్‌పై పరిమితి వల్ల ఒక్కో ఉద్యోగికి గరిష్ఠంగా రూ.17,951 మాత్రమే లభించనుంది.)

#### వంటనూనెల దిగుబడికి ఊతం

దేశీయ ఉత్పత్తిని పెంపొందించి, స్వయం సమృద్ధి సాధించేలా వివిధ చర్యలు చేపట్టడానికి 'వంటనూనెలు, నూనె గింజల జాతీయ మిషన్'ను రూ.10,103కోట్లతో ఏర్పాటు చేయడానికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2024-25 నుంచి 2030-31 మధ్య ఏడేళ్లపాటు ఈ మిషన్ అమల్లో ఉంటుంది. 22-23లో 3.90కోట్ల టన్నులుగా ఉన్న నూనెగింజల ఉత్పత్తిని 30-31 నాటికి 6.97కోట్ల టన్నులకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. నూనెగింజల సాగును మరో 40లక్షల హెక్టార్లకు విస్తరించేలా చూడనుంది. నూనెల దిగుబడి, మిగతా 7లో...

# 15% వృద్ధి రేటు లక్ష్యం

కొత్త పాలసీలతో అన్ని రంగాలనూ గాడినపెట్టాలి: సీఎం

మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలి.. ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి

వారిపై అదనపు భారం లేకుండా ఆదాయం పెంచడంపై దృష్టి

2014 తర్వాత విభజన కష్టాలున్నా 13.7 శాతం వృద్ధి రేటు సాధించాం

జగన్ రివర్స్ నిర్ణయాలతో అది 10.59 శాతానికి తగ్గింది

తలసరి ఆదాయమూ ఢమాల్.. వెనుకబడిన శాఖలు క్రియాశీలం కావాలి

జనవరిలో పీ-4 విధానం: చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, అక్టోబరు 3(మనం న్యూస్) :** వివిధ ప్రభుత్వ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలనూ గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు అన్నారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధిపై గురువారమిక్కడి సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలూ తిరోగమనంలోకి వెళ్లాయని.. దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని తెలిపారు. ఇప్పుడు ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకొస్తున్నామని.. వీటిని సమర్థంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు వారిపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. 'వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదు. ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యం. 2014 తర్వాత రాష్ట్ర విభజన కష్టాలు ఉన్నా.. నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం వృద్ధి రేటు సాధించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గింది. 2019లో తెలంగాణతో మన జీఎస్డీపీ వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేది. అది 2024కి 1.5 శాతానికి పెరిగింది. 2014-15 మధ్య మన రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా.. నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో 2019 నాటికి - మిగతా 2లో...

# సనాతన ధర్మంపై దాడిని సహించం!

శ్రీవారి లడ్డూ అపవిత్రం చిన్న విషయం కాదు

దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా?

నాటి సీఎంగా జగన్ బాధ్యత వహించాల్సిందే

వేల కోట్లు తిన్న వ్యక్తి ఏమీ తెలియనట్టు కోర్టుకు

వైసీపీకి 11 సీట్లే ఇచ్చినా బుద్ధి రాలేదు

ఆయనపై కేసులనూ సుప్రీం పరిగణించాలి

రాహుల్, ఉదయనిధిపై పరోక్ష విమర్శలు

తిరుపతి సభలో ఉప ముఖ్యమంత్రి నిప్పులు



వివరాలు 2లో..

# ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్

టెక్నాలజీ సాయంతో గంజాయి కట్టడి

డ్రగ్స్ కేసులను ఛేదించేలా

పోలీస్ వ్యవస్థ పటిష్ఠం

హోంమంత్రి అనిత వెల్లడి

2





## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

వైభవంగా అంకురార్పణ

నేడు తిరుమలకు సీఎం

శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ

నేడు ధ్వజారోహణం, పెద్దశేషవాహనం

**తిరుమల, అక్టోబరు 3 (మనం న్యూస్) :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం అంకురార్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వామి - మిగతా 2లో...

# లడ్డూపై సుప్రీంలో విచారణ

నేడు ఉదయం పదిన్నరకు కేసు విచారణ

సీబీఐతో విచారణ జరిపించేలా ఆదేశించాలి..

అప్పుడు నిజానిజాలు బయటపడుతాయి : జగన్

సీబీఐ చేత దర్యాప్తు జరిపించి,

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : కేఏ పాల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం వివాదంపై దాఖలైన పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఈ నెల 4 (శుక్రవారం) ఉదయం 10. 30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. లడ్డూ వివాదంపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సీబీఐతో విచారణ జరిపించేలా ఆదేశించాలని, - మిగతా 2లో...






## చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో భారీ మోసం

గోల్డ్ లోన్ బంగారు నాగలు మాయమైనట్లు ఆరోపణలు

ఫిక్స్‌డ్ డిపాజిట్ నగదు పోయినట్లు గుర్తింపు

రంగంలోకి దిగిన బ్యాంక్ ఉన్నతాధికారులు

**పల్నాడు, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** జిల్లాలోని చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో - మిగతా 2లో...

# చంద్రబాబు అబద్ధాన్ని సృష్టిస్తారు



దానిని బాగా మార్కెటింగ్ చేస్తారు

అబద్దాల మార్కెట్‌లో నేను పోటీపడలేకపోయా

తిరులమ లడ్డూ వ్యవహారమే ఇందుకు నిదర్శనం

ఇప్పుడు దేవుడే మొట్టికాయలు వేస్తున్నాడు

పార్టీ నేతల సమావేశంలో వైసీపీ అధినేత జగన్

**అమరావతి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీ చేయలేవని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం - మిగతా 2లో...

మనం



## 15% వృద్ధి రేటు లక్ష్యం

మొదటి పేజీతరువాయి...

రూ.1,54,031కి పెరిగింది. తెలుగు దేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా.. గత ప్రభుత్వంలో అది 9.06 శాతమే. తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి.. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. నాడు తెలంగాణకు, మనకు మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం ఉంటే.. గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగింది. దక్షిణాది రాష్ట్రాల్లో తలసరి ఆదాయంలో ఆంధ్ర 5వ స్థానంలో ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలి' అని నిర్దేశించారు. కొన్ని శాఖలు బాగా వెనుకబడి ఉన్నాయని.. అవి క్రియాశీలం కావాలన్నారు. ఆయా రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. జనవరిలో పీ-4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్ట్నర్షిప్) విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామని, దీని ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు.. ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెచ్చేందుకు సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు.. సంపన్నులు, సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి సలహాదారుగా దోహదపడాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## లడ్డూపై సుప్రీంలో విచారణ

మొదటి పేజీతరువాయి...

అప్పుడు నిజానిజాలు బయటపడుతాయంటూ జగన్ కోరారు. బుధవారం ఈ పిటీషన్ను సుప్రీం కోర్టు విచారించింది. ఈ సందర్భంగా విచారణ వాయిదా వేయాలంటూ సొలిసిట్ జనరల్ తుషార్ న్యాయస్థానాన్ని కోరారు. దీంతో విచారణకు రేపటికి వాయిదా వేశారు. అదేవిధంగా కేఏ పాల్ కూడా ఓ పిటిషన్ ను దాఖలు చేశారు. ఈ వివాదంపై పూర్తి స్థాయిలో సీబీఐ చేత దర్యాప్తు జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని అందులో కేఏ పాల్ పేర్కొన్నారు. అయితే, ఈ వివాదంపై ఇప్పటికే దాఖలైన మరో నాలుగు పిటిషన్లను ధర్మాసనం విచారించింది. ఆ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పలు సూచనలు చేసింది. దేవుళ్లను పాలిటిక్స్ లోకి తీసుకురావొద్దని, ఇకముందు దేవుళ్ల విషయంలో అటువంటి వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నది. ల్యాబ్ రిపోర్టు స్పష్టంగా లేదని, తిరస్కరించిన నెయ్యిని ల్యాబ్ కు పంపినట్లు అర్థమవుతోందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. 'ఇది ఉపయోగించిన నెయ్యి కాదని నివేదికను బట్టి స్పష్టంగా అర్థమవుతోంది.. మీకు ఖచ్చితంగా తెలియనప్పుడు మీరు ఈ విషయంలో పబ్లిక్‌లో ఎలా మాట్లాడుతారు?' అంటూ ప్రశ్నించింది. లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యితోపాటు నాసిరకం పదార్థాలను ఉపయోగించారంటూ సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలు భక్తులలో తీవ్ర ఆందోళనను రేకెత్తించాయని, పవిత్ర ప్రసాదం యొక్క పవిత్రతను దెబ్బ తీశాయంటూ కేఏ పాల్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు అతి పెద్ద దేవాలయాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఒకటి. లడ్డూ ప్రసాదం పట్ల వారు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటారు. లడ్డూ ప్రసాదాన్ని భక్తులు గొప్పగా భావిస్తారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న లడ్డూ పవిత్రతపై రాజీపడితే అది లక్షలాది మంది భక్తులను ప్రభావితం చేయడమే అవుతుంది. అంతేకాదు.. ఆ సంస్థ ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుంది. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధంగా సంప్రదాయాలను అణగదొక్కకుండా చూసేలా చర్యలు తీసుకోవాలి' అని కూడా పాల్ అందులో పేర్కొన్నారు. కాగా, ఏపీలో గత వైసీపీ సర్కారు హయాంలో తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యిని ఉపయోగించారంటూ ఈ నెల మొదటి వారంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అప్పటి నుంచి ఈ అంశం రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించిన జగన్ మోహన్ రెడ్డి.. రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు ఇటువంటి హీనమైన ఆరోపణలు చేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ఆ తరువాత ఏపీ ప్రభుత్వం ల్యాబ్ రిపోర్టుకు సంబంధించిన రిపోర్టును కూడా బయటపెట్టింది.

# సనాతన ధర్మంపై దాడిని సహించం!

**తిరుపతి, అక్టోబరు 3 (మనం న్యూస్):** సనాతన ధర్మాన్ని దెబ్బతీయాలని చూసే వారు ఎవరైనా సరే తుడిచిపెట్టుకుపోతారని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. దీనిపై బలమైన చట్టం రావాల్సి ఉందన్నారు. గురువారం రాత్రి తిరుపతిలోని జ్యోతిరావు పూలే కూడలిలో జరిగిన వారాహి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. అత్యధిక అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు గెలిచి కేంద్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచిన తమ కూటమి ప్రభుత్వానికి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని, ఇప్పుడేమీ ఎన్నికలు కూడా లేవని తెలిపారు. ''అధికారంలోకి వచ్చి కేవలం వంద రోజులే అయింది. ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమాలపై ఇచ్చిన హామీలను ఎలా నిలబెట్టుకోవాలా అన్నదాని గురించే ఇపుడు మేం ఆలోచిస్తున్నాం. దెబ్బతిన్న ఆర్థిక పరిస్థితిని ఎలా నిలబెట్టాలన్నదాని గురించే ఆలోచన తప్ప రోడ్డుపైకి రావాలని ఏనాడూ అనుకోలేదు. దశాబ్దంపైగా నాపై వ్యక్తిగత విమర్శలు చేసినా, అవమానాలు చేసినా నేను పల్లెత్తు మాట మాట్లాడలేదు. కక్ష సాధింపులు ఉండవని గెలిచిన వెంటనే చెప్పాం. అయితే కలియుగ దైవానికి అపచారం జరిగితే ఎందుకు ఊరుకుంటాం'' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అన్నీ రాజకీయాలేనా...అన్నీ ఓట్ల కోసమేనా అని ప్రశ్నించారు.



### గొడవ పెట్టుకోవడానికే వచ్చా

''ఇస్లాం సమాజాన్ని చూసి నేర్చుకోవాలి. అల్లా అంటే వారు ఆగిపోతారు. అదే గోవిందా అంటే మనం ఆగిపోం. మనం హైందవ ధర్మానికి గౌరవం ఇవ్వడం లేదు. నేను జేజేలు కొట్టించుకోవడానికి రాలేదు. ఎవరైతే సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామని అన్నారో వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చాను. ఉప ముఖ్యమంత్రిగానో లేక జనసేన పార్టీ అధ్యక్షుడిగానో కాదు... సగటు దేశ పౌరుడుగా జాతి మొత్తాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నాను. సగటు భారతీయుడిగా హైందవ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని ఆరాధిస్తాను. అదే సమయంలో ఇస్లాం, క్రైస్తవం, బౌద్ధం, సిక్కు తదితర అన్యమతాలను గుండెల నిండా గౌరవిస్తాను. వసుధైక కుటుంబంగా అన్ని ప్రాణులు, జాతులు, ప్రాంతాలు సుఖంగా ఉండాలని కోరుకునే సనాతనధర్మానికి నిలువెత్తు ప్రతిరూపం శ్రీరాముడు. అనేక పేర్లతో పిలుచుకునే ఏడుకొండల వాడి ప్రసాదంలో అపచారం జరిగింది. దానికి నేను ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే రాజకీయం, అపహాస్యం, అవహేళన చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని పాటించడం పాపంగా మాట్లాడుతున్నారు''. ''సనాతన ధర్మ పరిరక్షణ కోసం రాజకీయ స్థాయిని, అధికారాన్ని, పదవులను పోగొట్టుకోవడానికి కూడా సిద్ధమే. 21 ఏళ్ల వయసులో ఇదే తిరుపతిలో సనాతన ధర్మాన్ని ఆచరించడం మొదలుపెట్టాను. ఇన్నేళ్లలో ధర్మాన్ని ఎప్పుడూ తప్పలేదు. నమాజ్ వినిపించగానే గౌరవ సూచకంగా ప్రసంగాలను నిలిపివేశాను. నిన్న నా కుమార్తె రష్యన్ క్రిస్టియన్ కావడంతో తిరుమలలో డిక్లరేషన్ ఇప్పించి నా చిత్తశుద్ధి చూపించాను. గెలుపోటములతో నిమిత్తం లేకుండా ఏ దారైతే ముందుకు తీసుకెళ్తుందో అదే నా దారి. ఏ దారైతే అపజయం కూడా అగ్నిజ్వాలై మండుతుందో అదే నా దాది. ఏ మార్గంలో మరణం కూడా మహా ప్రభంజనమవుతుందో అదే నా మార్గం. సనాతన ధర్మాన్ని కొందరు వైరస్ అంటున్నారు. అందరం కొలిచే శ్రీరాముడిని పాదరక్షలతో కొడుతూ ఊరేగింపు తీశారు. శ్రీరాముడి విగ్రహం తల నరికేశారు. జంతువుల కొవ్వు కలిపిన కల్తీ నెయ్యితో తయారుచేసిన ప్రసాదాలను శ్రీవారికి నైవేద్యంగా పంపారు. వాటినే అయోధ్య రాముడికి పంపారు. దేశ ప్రతిపక్ష నాయకుడు అయోధ్య రామాలయ ప్రారంభ వేడుకలను 'నాచ్ గానా' (తైతక్కలు) అంటూ అవహేళన చేశారు. మోదీని, నన్ను ద్వేషించండి. కానీ, రాముడ్ని ద్వేషించవద్దు. హిందువులుగా మేమెవరం నోరెత్తకూడదా? బాధపడకూడదా? ఏదైనా అంటే మాత్రం హిందూ మతతత్వవాదులైపోతాం. ఇదే విధంగా క్రైస్తవులను, ఇస్లామ్ను అనగలరా? అంత ధైర్యం ఉందా?''.

### జగన్‌పై కేసులను సుప్రీం గమనించాలి...

''తిరుమల ప్రసాదం కల్తీ వ్యవహారాన్ని చిన్న విషయంగా భావించకూడదు. లడ్డూ కల్తీ కేసులో సుప్రీం కోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. నాకు సుప్రీం కోర్టుపై, న్యాయ వ్యవస్థపై గౌరవం ఉంది. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏమి జరిగింది? తిరుమలలో పవిత్రత ఎలా దెబ్బతినింది? అన్న విషయాలు ఆలోచించాల్సి ఉంది. లడ్డూ కల్తీకి మాజీ సీఎం జగన్ ప్రత్యక్షంగా కారణమని నేనెప్పుడూ ఆరోపించలేదు. కానీ, ఆయన పాలనలో ఏర్పాటైన టీటీడీ బోర్డు సరైన నిర్ణయాలు తీసుకోనప్పుడు దానికి జగనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. సీఎం చంద్రబాబు లడ్డూ కల్తీ విషయాన్ని మీడియాతో మాట్లాడలేదు. ఎమ్మెల్యేలతో సమావేశంలో మాత్రమే మాట్లాడి వాస్తవాలు చెప్పారు. టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిక్లీన్చిట్ ఇచ్చుకోవడానికి ముందు బోర్డులో ఆయన తన హయాంలో ఏమి చేశారో దేశానికి చెప్పాలి. శ్రీవాణి ట్రస్టు ఏర్పాటు చేసి విరాళంగా రూ.10,500 తీసుకుని రూ.500కు మాత్రమే రశీదు ఇచ్చారు. లడ్డూ కల్తీ చిన్న వ్యవహారం కాదు. దీని వెనుక చాలా ఉంది. వేల కోట్లు స్వాహా చేసిన వ్యక్తి ఏం తెలియనట్టు నటిస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లారు. టీటీడీలో అక్రమాలపై గత ఐదేళ్లుగా చెబుతునే ఉన్నాం. జాతీయ మీడియాకు ఆధారాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. జగన్ అమాయకత్వం నటిస్తున్నారు. జగ్న 29 కేసులు నమోదై ఉన్నాయి. వేల కోట్లు స్వాహా చేశారు. ఆయన పాలనలో 31 వేల మంది యువతులు అదృశ్యమయ్యారు. 290 గుడులు ధ్వంసం చేశారు. రాముడి విగ్రహం తల నరికేశారు. అంతర్వేదిలో రథాన్ని కాల్చివేశారు..వీటన్నింటిని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుని తీర్పు ఇవ్వాలి''.

### ధర్మారెడ్డి ఏమైపోయారు?

''తాను తప్పు చేయలేదని టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ కరుణాకర్రెడ్డి హారతులు వెలిగిస్తున్నారు. అలాంటి డ్రామాలు వద్దు. దీనిపై పాత ఈవో ధర్మారెడ్డి ఎందుకు మాట్లాడడం లేదు? ఆయన ఏమైపోయారు? ఎక్కడున్నారు? తిరుమల పవిత్రత విషయంలో ఎన్ని ఉల్లంఘనలు జరిగాయో నాకు తెలుసు. కొడుకు చనిపోతే ఆలయంలోకి రాకూడదు. అయినా ధర్మారెడ్డి శ్రీవారి ఆలయంలోకి వచ్చారు. ఆమాత్రం ఆచారాలు పాటించలేని వ్యక్తి ఈవోగా ఎలా ఉన్నారు? ఆయనపై 2005లో కూడా చాలా ఆరోపణలు వచ్చాయి. వాటిని బయటికి తీసుకొస్తాం. తిరుమల లడ్డూను కల్తీ చేయడం సనాతన ధర్మంపై దాడి''. ''ఇదే తిరుపతిలో గతంలో జరిగిన వారాహి సభలో టీటీడీలో అపచారం జరుగుతోందని, సరిదిద్దుకోవాలని చెప్పాను. అయితే భగవంతుడు 11 సీట్లకు కుదించినా ఇంకా బుద్ధి రాలేదు. ఈసారి ఎన్నికలు పెట్టమని చెప్పండి. ఒకటికి పరిమితం చేద్దాం. ఇలా మాట్లాడే అవసరం రాదనుకున్నాను. అయితే వైసీపీ నాయకులే ఆ పరిస్థితి కల్పించారు''. ''సనాతన ధర్మాన్ని పాటించేవారి విషయంలో చట్టాలు నిర్దాక్షిణ్యంగా పని చేస్తాయి. అన్య మతాలు పాటించేవారిపై మానవత్వం చూపుతాయి. దూషించేవారికి కోర్టులు రక్షణ కల్పిస్తాయి. సనాతన ధర్మం ఒక వైరస్ అని, దాన్ని అంతం చేస్తామని ఇటీవల ఒక యువ నాయకుడు కామెంట్ చేశారు. ఇదే ఇస్లాం విషయంలో అయితే కోర్టులన్నీ ఒక్కటై శిక్షిస్తాయి. కానీ, రాముడిని తిట్టినా, అమ్మవారిని దూషించినా కోర్టులు మాట్లాడబోవు''. తిరుపతితో పాటు జిల్లావ్యాప్తంగానూ, ఇరుగుపొరుగు జిల్లాల నుంచీ పెద్ద సంఖ్యలో జన సైనికులు తరలివచ్చారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్రెడ్డిలతో పాటు స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అబద్ధాన్ని సృష్టిస్తారు

మొదటి పేజీతరువాయి...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారని, ఆ అబద్ధాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియో జకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్‌యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన.. ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు. ప.గో. జిల్లాకు చెందిన నాయకులే చెప్తున్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో టన్నుకు రూ. 550లు అయితే, ఇప్పుడు రూ.1375కు అమ్ముతున్నారని చెప్తున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ఎవరి జేబుల్లోకి డబ్బు పోతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులకే మద్యం షాపులు కట్టబెడుతున్నారు. ఈ షాపులనుంచి ఎమ్మెల్యేలకు వాటాలు, ఆపై వాళ్లకు వాటాలు. గ్రామ, గ్రామాన బెల్టు షాపులు వస్తున్నాయి. ఐదేళ్ల పరిపాలనా కాలంలో మనం చేసిన మంచి ఎక్కడికీ పోలేదు. ఆ మంచి ఇంకా బతికే ఉంది. జగన్ మంచే చేశాడు.. చెడు చేయలేదన్న మాటే ప్రతిచోటా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో అబద్ధాల కాంపిటీషన్‌లో చంద్రబాబుతో పోటీపడలేకపోయాం. చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ చెప్పలేకపోయాడు. చంద్రబాబులా జగన్‌కూడా హామీలు ఇవ్వాలన్నట్టుగా చాలామంది ఎదురుచూశారు. కానీ, ఇవాళ పరిస్థితులను మీరంతా చూస్తూనే ఉన్నారు. చంద్రబాబు కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టలేని పరిస్థితి ఉంది. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత, విలువలు లేకపోతే ప్రజల్లో చులకన అవుతాం. మనం ఎప్పుడూ తలెత్తుకునేలా రాజకీయాలు చేశాం. ఇకపై కూడా తలెత్తుకునే రాజకీయాలు చేస్తాం. ప.గో.జిల్లా జడ్పీ ఛైర్మన్ పార్టీ మారినా, జడ్పీటీసీలు కలిసికట్టుగా నిలబడ్డారు. వారి పోరాట స్ఫూర్తికి అభినందనలు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత మీరు చూపారు. జడ్పీటీసీలు అందరికీ కృతజ్ఞతలు. మీ వ్యక్తిత్వం చాలామందికి ఆదర్శనీయంగా నిలిచింది. ఎప్పుడూ చీకటి మాత్రమే ఉండదు, వెలుగు తప్పకుండా వస్తుంది. ప్రజల తరఫున పోరాటాలు చేయండి, ప్రజల పక్షాన నిలబడండి. ఇందులో వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ తెలిపారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత రెండు రోజులుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమైన జగన్.. గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని జగన్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే.. ప్రభుత్వం ప్రజలను మెప్పించడంతో విఫలమైందని ఆరోపిస్తున్నారు.

# పని చేసే ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి..!

**విశాఖపట్నం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులు తాము పనిచేసే ప్రదేశంలో ఒత్తిడి లేని మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రపంచ మానసిక ఆరోగ్య ఫెడరేషన్ పిలుపు నిచ్చిందని విశాఖపట్నం చినవాల్తేరు ప్రభుత్వ మానసిక వైద్యాలయం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె. వి రామిరెడ్డి తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పనిచేసే ప్రదేశంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా వారి మానసిక ఆరోగ్యం బాగుండేట్లు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందేశానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఈ ఏడాది మానసిక ఆరోగ్య వారోత్సవాలు జరుపుకో వాలని ప్రపంచ మానసిక ఆరోగ్య ఫెడరేషన్ పిలుపు నిచ్చిందన్నారు. 116 దేశాల నుండి 2000 మందికి పైగా మానసిక ఆరోగ్య రంగ ప్రతినిధులు పాల్గొని మానసిక ఆరోగ్య రంగం గురించి చర్చిస్తారన్నారు. ఈ సంవత్సరం ఎంచుకున్న థీమ్ తక్షణ అవసరం మరియు లోతైన అవకాశం గురించి అవగాహనను ప్రతిబింబిస్తుం దన్నారు. ఉద్యోగస్థులైన పెద్దలు తాము పనిచేసే సమయంలో అనేక విధాలుగా, ఉత్తమంగా పని చేస్తూ జీవనోపాధిని పొందుతారన్నారు. అనారోగ్యానికి దారితీసే మార్గాల్లో మానసిక ఆరోగ్యం మరియు మానసిక శ్రేయస్సు చాలా ముఖ్యమన్నారు. పనిచేసే ప్రదేశంలో డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటివి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉన్నాయన్నారు. ఉత్పాదకత, హాజరు మొత్తం పనితీరుపై ప్రభావం చూపుతా యన్నారు. ఇటువంటి మానసిక రుగ్మతలకు చికిత్స చేయకుండా వదిలేస్తే వాటి వల్ల ప్రతి ఏటా ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యయం వృధా అవుతుందని అంచనా వేయబడిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జ్ఞానోదయం పొందిన నాయకులు తమ శ్రామిక శక్తి యొక్క మానసిక ఆరోగ్య అవసరాలను తీర్చడం అనేది వ్యక్తులకు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన అభివృద్ధికి కూడా అవసరమన్నారు. విశాఖ సైకియాట్రిక్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎం.విజయ లక్ష్మి మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 4వ తేదీనుంచి 10వ తేదీ



వరకు వారం రోజులు పాటు వివిధ కార్య క్రమాలు జరుగుతాయన్నారు. విశాఖ సైకియాట్రిక సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఎన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, సమాజంలో మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని ఆదిలోనే పరిష్కరిస్తే ఫలితాలు బాగుంటా యన్నారు. మధ్య వయస్కులైన 60 శాతం మంది ఉద్యోగాలు చేస్తున్నవారిలో 10 నుంచి 15 శాతం ఉద్యోగులకు పలు మానసిక సమస్యలు ఉంటు న్నాయన్నారు. సెలవులు పెట్టడం, డ్యూటీ సక్రమంగా చేయలేకపోవడం, ధూమ పానం, మద్య పానంలకు బానిస అవడం, ఆత్మ హత్య ఆలోచనలు రావడం తదితరమైనవి ఉన్నాయన్నారు. పని ఒత్తిడి , నలుగురిలో కలవలేక పోవడం, కుటుంబ సమస్యలు వల్ల మానసిక సమస్యలు పెరుగుతాయన్నారు. యోగ, ధ్యానం ద్వారా మానసిక సమస్యలను దూరంగా ఉండొచ్చన్నారు. ఆస్పత్రి విభాగాది పతి డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఏటా ఒక నినాదంతో మానసిక ఆరోగ్య వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. రోడ్ల మీద తిరిగే మానసిక రోగులను పోలీసులు సాయంతో బోర్డు ఎదుట హాజరు పర్చి ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేస్తా మన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

మొదటి పేజీతరువాయి...

సర్వసేనాధిపతైన విష్వక్సేనుడు ఊరేగింపుగా మాడవీధిలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లను చూస్తూ తిరిగి ఆలయానికి చేరుకున్న తర్వాత యాగశాలలో శాస్త్రోక్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. లలాట, బహు, సప్త పునీత ప్రదేశంలో భూమిపూజ జరిపారు. తొమ్మిది కుండల్లో శాలి, వ్రిహి, యువ, ముద్గ, మాష, ప్రియంగు వంటి నవధాన్యాలను ఆ మట్టిలో కలిపి మొలకెత్తించే పనికి శ్రీకారం చుట్టారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ బీజావాపం కార్యక్రమంతో అంకురార్పణ సమాప్తమైంది. క్రమం తప్పకుండా నీరు పోస్తూ మొలకెత్తేలా అర్చకులు జాగ్రత్తగా చూసుకుంటారు. ఇక, శుక్రవారం సాయంత్రం ధ్వజరోహణం జరగనుంది. ఈ క్రతువుతో బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలుమొదలు కానున్నాయి. ఈ సందర్భంగా దేవేరులతో కూడిన మలయప్పకు ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. సాయంత్రం యాగశాలలో నిర్వహించే సంప్రదాయ కార్యక్రమాలనంతరం ఉత్సవర్లతో పాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి, ధ్వజపటాన్ని మధ్యాహ్నం 3 గంటలకు నాలుగుమాడ వీధుల్లో ప్రదక్షిణంగా ఊరేగించి ఆలయానికి వేంచేపు చేస్తారు. సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీన లగ్న ముహూ ర్తంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహిస్తారు. దీంతో వేంకటేశ్వర స్వామివారి వాహనసేవల వైభవ సంబరం ప్రారంభమవుతుంది. ఇందులో భాగంగానే రాత్రి 9-11 గంటల నుంచి పెద్దశేషవాహనం మొదలుకుని 11వ తేదీ రాత్రి అశ్వవాహనం వరకు మాడవీధుల్లో వాహనసేవలు కనులపండువగా జరుగనున్నాయి. 12న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

### శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నేడు

మధ్యాహ్నం: 3-5గంటల మధ్య ధ్వజపటం ఊరేగింపు

సాయంత్రం: 5.45-6 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణం

రాత్రి: 8-9 మధ్య ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ

రాత్రి: 9-11 గంటల వరకు పెద్దశేష వాహనం

### నేడు తిరుమలకు సీఎం

### రేపు హైదరాబాద్ పయనం... 7న ఢిల్లీకి

ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం తిరుమలను సందర్శించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవేంకటేశ్వర స్వామికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 4.20 గంటలకు గన్నవరం నుంచి విమానంలో బయల్దేరి 5.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి సాయంత్రం 6.30 గంటలకు తిరుమల చేరుకుంటారు. తొలుత బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం పటు వస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి వెళ్తారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకుని ఆ రాత్రికి తిరుమలలోనే బస చేస్తారు. శనివారం ఉదయం నూతనంగా నిర్మించిన వకుళమాత కేంద్రీకృత వంటశాలను ప్రారంభిస్తారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విమానంలో హైదరాబాద్ బయల్దేరి వెళ్తారు. అక్కడి నుంచి సోమవారం (7వ తేదీన) ఢిల్లీ వెళ్తారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలకు సంబంధించి ప్రత్యేక సాయం కోసం కేంద్రంలోని ప్రభుత్వ పెద్దలతో చర్చించే నిమిత్తం ఆయన వెళ్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అదే రోజు ఢిల్లీకి ప్రపంచ బ్యాంకు ఉన్నత స్థాయి బృందం వస్తోంది. ముఖ్యమంత్రి ఆ బృందాన్ని కూడా కలిసి రాజధాని అమరావతికి నిధుల విడుదలపై చర్చిస్తారని అంటున్నారు. రైల్వే జోన్కు విశాఖలో భూమి పూజ చేయడానికి ముహూర్తం ఖరారుకు ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్తో కూడా ఆయన సమావేశం కానున్నారు. 8న ఉదయం చంద్రబాబు అమరావతి తిరిగి వస్తారు.

## ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్

**అమరావతి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ తమ ప్రభుత్వ లక్ష్యమని హోంమంత్రి అనిత తెలిపారు. ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. డ్రగ్స్ కేసులను ఛేదించే విధంగా పోలీస్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామన్నారు. స్టేట్ టాస్క్ ఫోర్స్ విభాగం ద్వారా నిఘా వ్యవస్థను పెంచుతామన్నారు. 'టెక్నాలజీ ద్వారా గంజాయి సాగు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం. డ్రోన్లు, శాటిలైట్లు, జీపీఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత సీసీటీవీల వినియోగంతో డ్రగ్స్‌ను కట్టడి చేస్తాం. వ్యూహాత్మక చెక్ పోస్టులు, హాట్ స్పాట్‌లు, ప్రత్యేక ఎన్డీపీఎస్ బీట్ల ద్వారా గంజాయి స్మగ్లింగ్‌ను అరికడతాం. టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి గంజాయి ఆచూకీ తెలిపిన వారికి ప్రభుత్వం తరఫున రివార్డులు అందిస్తాం. వీధులు, విద్యా సంస్థలను కమ్మేసిన గంజాయి రక్కసిని అంతం చేస్తాం. సోషల్ మీడియా వేదికల ద్వారా యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పిస్తాం. గంజాయి రవాణా జరిగే చోట్ల పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. మద్యం, డ్రగ్స్ కారణంగా గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయి. సైబర్ ఇంటెలిజెన్స్ ద్వారా డ్రగ్ నెట్ వర్క్‌లను ప్రక్షాళన చేస్తాం. గంజాయికి యువత బానిస కాకుండా చేయడంలో పౌరుల భాగస్వామ్యం కూడా అవసరం' అని హోం మంత్రి అన్నారు.

## చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో భారీ మోసం

మొదటి పేజీతరువాయి...

భారీ మోసం బయటపడింది. తమ డబ్బులు, నగలు పోయాయన్న ఆందోళనలో ఖాతాదారులు బ్యాంక్ ముందు క్యూ కట్టారు. ఈ గోల్‌మాల్ పై అధికారుల చర్యలు చేపట్టారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గోల్డ్ లోన్ ఖాతాదారుల అకౌంట్లలో డబ్బు, బంగారం మాయం అయినట్లు గుర్తించారు. మాయమైన సొమ్ము కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరో వైపు బ్యాంక్ లో జరిగిన గోల్ మాల్ వ్యవహారం తెలియడంతో చిలకలూరిపేట బ్రాంచ్ కు ఉన్నత అధికారులు చేరుకున్నారు. ఇక, విషయం తెలిసిన ఖాతాదారులు బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. ఐసిఐసిఐ బ్యాంకు ముందు కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఆర్థిక అవసరాల కోసం దాచుకున్న లక్షల సొమ్మును బ్యాంకు సిబ్బంది లూటీ చేసేసారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో అకౌంట్ నుంచి 25, 50, 75 లక్షలు రూపాయల ఫిక్స్ డిపాజిట్లు మాయం అయ్యాయి. ఫేక్ డిపాజిట్ బాండ్లను తయారు చేయిం చిన సిబ్బంది.. బంగారు రుణాల్లోనూ భారీగా గోల్ మాల్ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కస్టమర్ 5 లక్షల రూపాయల రుణం తీసుకుంటే.. దానికి రెట్టింపు సొమ్మును ఖాతాదారుడి పేరుతో బ్యాంక్ సిబ్బంది లోన్ తీసుకోని మోసం చేసింది అన్నారు. బ్యాంక్ కుంభకోణం బయటపడటంతో ఇటు బ్యాంకు దగ్గరకు అటు పోలీస్ స్టేషన్ వద్దకు బ్యాంకు ఖాతాదారులు క్యూ కడుతున్నారు.

# ఎన్.హెచ్ -30 కాంట్రాక్టర్ అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి

- గుత్తేదారు ఇష్టారాజ్యంతో ప్రమాదభరితంగా జాతీయ రహదారి
- నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు
- పనులపై కొరవడిన పర్యవేక్షణ







**అల్లూరి జిల్లా చింతూరు, అక్టోబర్ 3(మనం న్యూస్) :** జాతీయ రహదారుల రవాణా సంస్థ గమ్యస్థానాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాదాలకు తిలోదకాలు ఇచ్చినట్టు రహదారి నిర్మాణాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుంది. తెలంగాణ సరిహద్దు భద్రాచలం నుండి ఛత్తిస్గఢ్ సరిహద్దు వరకు సుమారు 63కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి సుమారు గా రూ 326 కోట్లతో టెండర్లను పిలిస్తే పనులను దక్కించుకున్న గుత్తేదారు సంస్థ పనులను ఇష్ట రాజ్యంగా చేపడుతుంది. సంభందిత అధికారుల పర్యవేక్షణ లోపాల కారణంగా. రహదారి నిర్మాణానికి కావలసిన గ్రావెల్, మెటల్ కోసం సింగన్నగూడెం వద్ద అనుమతులు తీసుకొని 63కిలోమీట్ల రహదారికి ఇరువై పులా ఇష్ట రాజ్యంగా, నిబంధనలకు వ్యతిరేకంగా అనేకచోట్లా క్వారీ లను పెట్టి ఆడిందె ఆట పాడిందె పాటల పనులు చేస్తున్నారు. నాసి రకం మట్టిని వాడటం గమనార్హం.మన్యంలో ఎన్ హెచ్ 30 గుత్తేదారు సంస్థ అక్రమాలు ఒక్కొక్కటిగా ఇప్పుడే వెలుగులోకి వస్తున్నాయి.

### - నిన్న కరెంటు చౌర్యం- నేడు నాసిరకం మట్టి వినియోగం

కాసులు కోసం కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలను పణంగా పెడతారా అని చింతూరు మండలం బిజెపి అధ్యాక్షులు డీవీఎస్ రమణారెడ్డి ప్రశ్నిస్తున్నారు. గంగాన్నమెట్ట వద్ద క్వారీ అనుమతి ఉన్నప్పటికీ, ఎన్ హెచ్ 30 కాంట్రాక్టర్ మాత్రం ఈ నియమాలను ధిక్కరిస్తు ,నెల్లిపాక నుండి చిడుమూరు బోర్డర్ వరకు ఈ ప్రాంతంలో రోడ్డుకు నాసి రకం మట్టిని వాడుతూ, అనుమతులేని ప్రాంతాల్లో మట్టిని సేకరించడమే కాకుండా, రవాణా ఖర్చులను తగ్గించుకోవడంలో నిమగ్నమయ్యారు.ఈ కాంట్రాక్టర్లు మట్టిని రహదారి పక్కన ఏకంగా పెద్ద పెద్ద మిషన్లతో తవ్వకాలు జరిపి పెద్ద క్వారీగా మలిచి మట్టిని తీసుకొని, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నారు . నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా క్వారీ మట్టిని వాడుతున్న దృశ్యాలు కోకొల్లలు.రవాణా ఖర్చులను తగ్గించుకుంటూ, కోట్ల రూపాయల లాభం గడిస్తున్నారు. అయితే, ఇది రహదారి నిర్మాణ నాణ్యతను తగ్గిస్తుంది, తద్వారా ప్రజలకు ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయి.ఇది కేవలం ప్రజా ప్రయోజనాలను విస్మరించే చర్యగా ప్రజా ప్రతినిధులు చూస్తున్నారు సరైన మట్టిని వాడకపోవడం వల్ల రోడ్డు ఇప్పటికే అనేక చోట్ల దెబ్బతింది. భారీ వాహనాలు తిరిగె ఈ రహదారిపై అతిపెద్ద ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. తద్వారా జాతీయ రవాణా శాఖ (భారత ప్రభుత్వం)ఆర్థికంగా నష్టపోయే అవకాశమే కాకుండా, ప్రాణనష్టం కూడా సంభవించే ఆస్కారం ఉంది అని వాహనదారులు, బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు బిజెపి మండల అధ్యక్షుడు డివివిఎస్ రమణారెడ్డి ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయమై రోడ్డు పనుల మీద అవగాహన ఉన్న మేధావులు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### - అనుమతి లేని క్వారీల తవ్వకాలు :

ఈ విషయం గురించి ఎటువంటి చర్యలు, తీసుకుంటారా, జాతీయ రహదారుల శాఖ అధికారులు ఈ పరిణామంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటుందా..? లేదా అని అనుమానాల్ని వ్యక్తం చేస్తున్నారు. అదురు బెదురు లేని కాంట్రాక్టర్ చట్టబద్దంగా అనుమతులేని క్వారీలు వాడటం సర్వసాధారణంగా మారింది, ఈ నాసిరకమైన పనులపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే, రహదారి నాణ్యత తగ్గిపోతుంది, అదేవిధంగా ప్రజా సొమ్ము దుర్వినియోగం అవుతుందని వాదిస్తున్నారు నిపుణులు.

### - ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టాలి :

ఏ ఏ ప్రాంతాల్లో ఈ అక్రమ మట్టిని సేకరిస్తున్నారు?సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఏమిటి? నాసిరకం మట్టి వినియోగం వల్ల తీవ్ర వర్షా ప్రభావం వల్ల త్వరగా రోడ్లు గుంతలు పడే అవకాశం ఉంది. దీనిలో ఇంకొక మర్మం ఏమిటంటే కాంట్రాక్టర్ కు నిర్దేశిత సమయములో పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.ఆ తరువాత దాన్ని సంరక్షించే సమయాన్ని కూడా రోడ్డు నిర్మాణ సమయంలో కలుపుకొని పనులు చేయడం వల్ల రోడ్డు ఆలనా పాలనా చూసే ఖర్చులు కూడా వారికి మిగిలిపోతాయి ఇంత పెద్ద భారీ మొత్తంలో అక్రమాలు జరుగుతూ ఉంటే జాతీయ రవాణా సంస్థ నిమ్మకు నీరెత్తినట్టు ఉంది. నిర్మాణ సమయంలో రహదారి పనులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్న రోడ్డు మొత్తాన్ని ఒకేసారి తొలిచి, క్యూరింగ్ లేక దుమ్ము కళ్ళకు కొట్టుకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులకు ఎన్నో ఇబ్బందులు కలగజేస్తున్న ఈ కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏ రోడ్డు పని కాంట్రాక్టర్ అయినా ఒకపక్క పూర్తి ఐన తరువాత మరొక పక్క రోడ్డు వెయ్యాల్సిన అవసరం ఉంది. కానీ దానికి విరుద్ధంగా ఇక్కడ పనులు జరుగుతున్నాయి.ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక కాసుల కోసం కక్కుర్తి పడ్డ కాంట్రాక్టర్ దా.ఏది ఏమైనా అంతిమంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారనేది గుర్తించాల్సిన అవసరం, మధ్యకాలంలో బస్సులు ఈ రోడ్డుపై ఎన్నోసార్లు ప్రమాదాలకు గురైన విషయం మనందరికీ తెలిసిన విషయమే ఈ ప్రమాదాలకు కారణం.దుమ్ము దూళి కారణంగా ముందు వాహనం వెళ్ళినట్లయితే ఎనకాల టైర్ రెవల్యూషన్ వల్ల దుమ్ము చెలరేగి వెనక వస్తున్న వాహనాలకు కనిపించక యాక్సిడెంట్లు జరుగుతున్న విధానాన్ని ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుంటారా? నేషనల్ హైవే అథారిటీ వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు ఈ రహదారి వెంట ప్రయాణం చేయాలంటే ద్విచక్ర వాహనం నుండి హెవీ లోడ్ ట్రాలీల వరకు ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిన అవసరం ఏర్పడింది ఇప్పటికైనా కాంట్రాక్టర్ కళ్ళు తెరిచి మట్టిపై నీటిని పిచికారి చేయాలని చేయాలని, ప్రభుత్వం తరఫున సమర్ధవంతమైన చర్యలు తీసుకునేలా చూడాలని చింతూరు బిజెపి మండలాధ్యక్షుడు రమణారెడ్డి జిల్లా సెక్రెటరీ పాయం వెంకయ్య కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



**నాగార్జున సాగర్ ,అక్టోబర్ 3 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ ఐదో వార్డు లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి సహకారంతో కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఆధ్వర్యంలో హిల్ కాలనీ మెయిన్ బజార్ మున్నా కాంప్లెక్స్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో ఎంగిలిపూల బతుకమ్మను పేర్చిన మహిళలందరూ కలసి బతుకమ్మ ఆడిపాడారు. తెలంగాణ ఆడపడుచుల గౌరవానికి బతుకమ్మ ప్రతీక కావడంతో ఎంగిలి పూల బతుకమ్మను స్థానిక ఆడపడుచులందరు కలిసి భక్తిశ్రద్ధలతో ఆటపాట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయపురి టౌన్ ఎస్సై సంపత్ గౌడ్,నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్ హాజరు కాగా వీరితో పాటు వల్లపు రెడ్డి , మంద సంజీవయ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మంచి కంటి కిషోర్,మున్నా , భూష రాజుల కృష్ణయ్య, అడ్వకేట్ మాయ కోటి వినోద్, యోహాన్, మాయకోటి శంకర్ లు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్‌కు పారిశ్రామిక శిక్షణా సంస్థ ఐటిఐ కాలేజ్ మంజూరు

- భవన నిర్మాణానికి 14.35 కోట్ల నిధులు విడుదల
- హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో కెప్టెన్ ఉత్తమ్ మరో మార్క్



**హుజూర్ నగర్,అక్టోబర్ 03(మనం న్యూస్) :** హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై మరోమారు కెప్టెన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి మార్క్ పడింది. సుదీర్ఘ కాలం నుండి హుజూర్ నగర్ నియోజకవర్గ విద్యార్థులలో డిమాండ్ లో ఉన్న పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటిఐ)ని మంజూరు చేయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి గాను హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నుండి రూ.14.35 కోట్లు నిధులను విడుదల చేయించారు.ఎలక్ట్రిషియన్, ఫిట్టర్,డ్రాఫ్ట్స్ మెన్,డీజిల్ మెకానిక్ లతో పాటు వెల్డర్ కోర్సులలో శిక్షణ నిమిత్తం ప్రారంభిస్తున్న ఈ నూతన ఐటిఐ తో ఈ ప్రాంత నిరుద్యోగులకు ప్రయోజనకారిగా మారనుంది.మొత్తం ఐదు కోర్సులలో 216 విద్యార్థుల తో ప్రారంభం కానున్న ఈ ఐటిఐకి ప్రిన్సిపాల్ తో సహా 8 పోస్టులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఒప్పించి మంజూరు చేయించారు. గతంలో తాను మంజూరు చేయించిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో రామస్వామి గుట్ట వద్ద కొత్తగా మంజూరు అయిన పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)ని నెలకొల్పనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల కెప్టెన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విద్యార్థులు పలువురు వక్తలు ప్రజాసంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి



**కోదాడ, అక్టోబర్ 03(మనం న్యూస్) :** దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని,దాడులను అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్ కే మూర్తి డిమాండ్ చేశారు.హైదారాబాద్ లో సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది షేక్ కలీం పై ఒక కేసులో ప్రత్యర్థులుగా వున్న వారు గత నెల 29 వ తేదీన దాడికి పాల్పడ్డారు.దీనికి నిరసన గా గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి,కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు,కక్షిదారులు,ఇతర వ్యక్తులు వరుసగా దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తి పరంగా నిక్కచ్చిగా వ్యవహరించే న్యాయవాదులపై దాడులు జరగడం దురదృష్టకరమని అన్నారు.ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని,దాడులకు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వాలే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు,సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు,కాకర్ల వెంకటేశ్వర రావు,పాలేటి నాగేశ్వరరావు,రంజాన్ బాషా,సిలివేరు వెంకటేశ్వర్లు,ఏదుల కృష్ణయ్య, శ్రీదేవి,ఉయ్యాల నరసయ్య,పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రత్తి రైతుల జాబితాను సిద్ధం చేయాలి

- జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం, అక్టోబరు 03 (మనం న్యూస్):** జిల్లాలో ప్రత్తి రైతుల జాబితాను సిద్ధం చేసి, కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. ప్రత్తికొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు తన ఛాంబర్లో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో నవంబరు రెండో వారం నుంచి ప్రత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఆ లోగా వాటికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాజాం, రామభద్రాపురంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీరైతు తాము పండించిన ప్రత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, కనీస మద్దతు ధరను పొందేలా చూడాలని జెసి కోరారు. దీనికోసం ప్రత్తి రైతుల జాబితాను రైతు సేవా కేంద్రాల వారీగా ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్తి రవాణాకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలన్నారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తూనిక యంత్రాలను తనిఖీ చేసి సిద్దంగా ఉంచాలని జెసి ఆదేశించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ ఎడి బి.రవికుమార్, జిల్లా అగ్నిమాపకాధికారి బి.రామ్‌ప్రకాష్, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పివి రంగారెడ్డి, వ్యవసాయశాఖ ఎడి అన్నపూర్ణ, మోటార్ వెహిల్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పశుపోషణకు కొట్టంలో ఉన్న పశువులు నిత్యం సూడిలో ఉండాలి

- జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా.దామచర్ల శ్రీనివాసరావు



**కోదాడ, అక్టోబర్ 03(మనం న్యూస్) :** కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో ఉచిత పశు ఫలదీకరణ శిబిరాన్ని స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు.పశువులు ఈనిన నెలరోజుల నుండి 90 రోజుల లోపు సూడి మోయాలని,అలాగే తొలిపడ్డలు మూడు సంవత్సరాలకే చూలు నిలవాలని లేకపోతే మేత ఖర్చు అధికమై రైతులకు పశువులు భారమవుతాయని సూచించారు.ప్రత్యేకంగా జిల్లా పశువైద్యాధికారి ఎదలో ఉన్న ఒక గేదెకు జిల్లా అధికారి అనే భావన విడిచి స్వయంగా కృత్రిమ గర్భధారణ చేసి యువవైద్యుల్లో ఉత్సాహం నింపి ఉత్తేజితుల్ని చేశారు.ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ పట్టణంలో సుమారు 15 సంవత్సరములనుండి పట్టణీకరణ మరియు వివిధకారణాలతో వైద్యశాలలో ఇలాంటి శిబిరం నిర్వహించలేదని, చాలా మంది పశుపోషకులు అవగాహనలేక పాడిలేని గేదెలు సాకుతూ నష్టపోతున్నారని,అలాంటివారందరికీ అవగాహనతో ఇంట్లో పశువుల్ని సకాలములో చూలు కట్టించడానికి వివిధ కంపెనీల సహకారంతో మందులు సేకరించి, శీతాకాలంలో పశువులను ఎదకు రప్పించి చూలు మోయించడానికి నేడు ఈ పశు ఫలదీకరణ శిబిరం నిర్వహించనైనది అని తెలిపారు.మొత్తం 116 పశువులకి గర్భకోశ పరీక్షలు చేసి ఉంచితంగా మందులు ఇవ్వడంజరిగింది.ఇకముందు పది ఆ పైన పశువుల రైతులకు ఏకకాలంలో చూలుకోసం హార్మోన్ థెరపీ ద్వారా కృత్రిమంగా ఎదకు రప్పించి చూలు కట్టించడానికి సేవలు అందుబాటులో ఉంటాయని,ఏ ఒక్క పశువు కూడా ఈ చలికాలంలో చూలుకట్టకుండా తప్పించుకొనియకుండా చూడబడునని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో ప్రాంతీయ వైద్యసేవలు విస్తరించడానికి మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని,సౌకర్యాలు సైతం కల్పిస్తామని పశుపోషకులు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో సూర్యాపేట కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డా బి వెంకన్న,చిలుకూరు,కోదాడ ,కట్టకొమ్ముగూడెం పశువైద్యులు డా వీరారెడ్డి,డా మధు,డా శ్రీనివాస్,డా ప్రశాంత్,డా వినయ్ పశువైద్యులు సిబ్బంది సాయికృష్ణ, ఖాన్ రాజు ప్రశాంత్,చంద్రకళ,కిరణ్ గోపాలమిత్రలు సాగర్, వెంకటేశ్వర్లు,నజీర్ ఇంటాస్, ఎలాంకో,వెట్ ఇండియా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేఏసీ నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా లకుమాల మధుబాబు



**నల్లగొండ,అక్టోబర్ 3 (మనం న్యూస్) :** మాల ప్రజాసంఘాల జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ గా నల్లగొండ పట్టణానికి చెందిన లకుమాల మధుబాబును మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి నియమించారు.గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో మాల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గా లకుమాల మధుబాబు, కో కన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ,అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తి తో పాటు పలువురిని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కన్వీనర్లు కో కన్వీనర్లు కలిసి రానున్న రోజుల్లో మాల సంఘం బలోపేతంతో పాటు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాలలందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన మాల ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ మాట్లాడుతూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా సంఘం తో పాటు మాల కుల బంధువుల సమస్యల పరిష్కారం కోసం గత కొన్నేళ్లుగా పనిచేసిన అనుభవంతో మాల ప్రజా సంఘాలన్నింటిని కలుపుకొని వారి సలహాలు సూచనలు తీసుకుంటూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో అందరినీ భాగస్వామ్యం చేస్తామని అందుకు అన్ని సంఘాలు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వైస్ చైర్మన్లు బేర బాలకిషన్, బొర్గుల వెంకటేశ్వర్లు, మేక వెంకన్న, గోపోజు రమేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్పని నగేష్, సప్పిడి సావిత్రి, యనమల్ల అనిల్, జిల్లా నాయకులు రొయ్య కిరణ్, దిండి ప్రసాద్, ముడుసు బిక్షం,రామాంజనేయులు, నాగటి సృజన్, జోసఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల విజయ తదితరులు ఉన్నారు.

## రైతు రుణమాఫీపై ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**కేతేపల్లి, అక్టోబర్ 03(మనం న్యూస్) :** కేతేపల్లి మండలంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తహసిల్దార్ కార్యాలయంలో రైతు రుణమాఫీ పై ధర్నా నిర్వహించి,అనంతరం తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని ఆరోపించారు.ఆరు హామీలు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అమలు చేస్తానని మాట ఇచ్చి మోసం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే డిసెంబర్ 9వ తారీఖున 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారు అని అన్నారు.ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు అని,ఎన్నికలకు ముందు రైతు బంధుకు బదులుగా రైతు భరోసా పదివేల నుండి ప్రతి ఎకరానికి 15000 ఇస్తానని రైతులకు మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఎటువంటి రైతు భరోసా ఇవ్వలేదు అని విమర్శించారు.రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా దసరా పండుగ లోపు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా వారి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గౌరవ మాజీ మంత్రివర్యులు కేటిఆర్ పై కొండా సురేఖ అసత్య ప్రచారాలు చేస్తూ సాటి మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయటం సరి కాదన్నారు. సినిమా నటి సమంత పై కొండ సురేఖ చేసిన తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తూ కొండ సురేఖ బహిరంగంగా మాజీ మంత్రి కేటీఆర్ కి మరియు నటి సమంతకు క్షమాపణలు చెప్పాలన్నారు. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని వారిని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

- అందించేందుకు పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణపై సమీక్ష



**ఖమ్మం, అక్టోబర్ 3(మనం బ్యూరో):** జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్, సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లలో అందిస్తున్న భోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్, వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి, భోజనం నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజన పదార్థాలు, సామాగ్రి సరఫరా టెండర్ జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్ల నిర్వహణ స్థితిగతుల వివరాలు కలెక్టర్ తెలుసు కున్నారు. ప్రతి రోజూ టాయిలెట్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ లలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు వచ్చిన ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి డెలివరి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజిలో వీరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. హాస్టల్ లో పిల్లలకు ఎప్పుడూ తాజా భోజనం అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించకూడదని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ కల్పించాలని అన్నారు. పిల్లలు వినోదాత్మకంగా గడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో డోర్స్, కిటికీలకు వెంటనే మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల హాస్టల్స్ లో రుతుక్రమం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్ కిన్ డిస్పోజల్ పై అవగాహన కల్పించాలని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలని, తక్కువ ఉంటే అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. హాస్టల్స్ లో ఫుడ్ కమిటీ సంబంధిత విద్యార్థులతో ఏర్పాటు చేయాలని, ఫుడ్ కమిటీలో కొత్తగా చేరే పిల్లలను భాగస్వామ్యం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. దసరా సెలవులలో పిల్లలు ఉండని నేపథ్యంలో వసతి గృహాల్లో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్ లకు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన అదనపు టాయిలెట్ల నిర్మాణం, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, ఆర్.సి.ఓ లు కత్తి వెంకట రామయ్య, కె. నాగేశ్వరరావు, ఇఇ లు పి. విన్సెంట్ రావు, ఎన్.ఎస్. రామ కోటి, డిఇ లు, ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ సర్వే పూర్తి చేయాలి
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, అక్టోబర్ 3 (మనం బ్యూరో) :** ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఖమ్మం నగరంలో 54వ డివిజన్, రఘునాథపాలెం మండలంలోని జి.పి. రాములు తండాలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 2 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 10 ప్రాంతాల్లో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 1 పట్టణ ప్రాంతం, 1 గ్రామీణ ప్రాంతం ఎంపిక చేసుకున్నామని, పాలేరు నియోజకవర్గం పరిధిలో మాత్రమే 2 గ్రామీణ ప్రాంతాలలో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల వివరాలు సేకరించాలని అన్నారు. ఈ వివరాల ద్వారా ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందించనున్నట్లు, ఒక కుటుంబానికి ఒక ఐడి తోపాటు, ప్రతి కుటుంబ సభ్యునికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ముందస్తుగా ఆఫ్ లైన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని, వీటిని ప్రతిరోజు కంప్యూటర్ లో భద్రపరిచి హైదరాబాద్ కు ఏరోజుకారోజు వివరాలు అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారికి, ఫ్యామిలీ డిజిటల్ సర్వే కు సంబంధం లేదని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామని అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం తహసీల్దార్లు సిహెచ్. స్వామి, లూథర్ విల్సన్, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ కుమార్, నగరపాలక సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



**ఖమ్మం, అక్టోబర్ 3(మనం న్యూస్):** ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చిన నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్,యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిదాలు లేకుండా సర్వే చేయాలి

- డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ పరిశీలన




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 3 (మనంప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు, ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు.ఇంటి యజమానిగా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు.అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుకోని అతిథి...

- అంతరించి పోతున్న రాబందు
- పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర
- మానవాళికి ఎనలేని మేలు
- దైవంగా భావించే పర్షియన్లు
- అక్సిటోసిన్ వాడకంతో రాబందుకు ముప్పు
- ప్రస్తుతం 5 నుండి 12 వేల లోపే

**చర్ల, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** మానవ జాతికి ఎనలేని మేలు చేసే రాబందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి 'అనుకోని అతిథిగా' రావడం తీవ్రచర్చనీయాంశంగా మారింది. కుళ్లిన కలేభరాలను తింటూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే అద్భుతమైన జీవరాసులలో రాబందు ఒకటి. పశువులలో పాల ఉత్పత్తులను పెంపొందించేందుకు రైతులు ఆక్సిటోసిన్, డైక్లోఫినాక్ వ్యాక్సిన్ ల వాడకంతో రాబందు జాతి అంతరించి పోయే పరిస్థితికి చేరుకొంది. ప్రస్తుతం వీటి సంఖ్య దేశ వ్యాపితంగా 5 నుండి 12 వేలలోపే ఉండటంతో కేంద్ర ప్రభుత్వం వీటి సంరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అంతరించి పోతున్న రాబందు పై 'మనం' అందిస్తున్న ప్రత్యేక కథనం.రాబందులు ప్రకృతిలో అద్భుతమైన జీవరాసులలో ఒకటి. పర్యావరణ పరిరక్షణలో ఈ జాతిది కీలక పాత్ర. వీటిని ఇండియన్ పల్సర్ అని కూడా అంటారు. ఇవి ప్రధానంగా మాంసాహార జీవులు, కుళ్లిన కళేబరాల మాత్రమే ఇవి తింటాయి. అందుకే వీటి జీర్ణ వ్యవస్థ జీవరాసలన్నింటిలోకి అత్యంత సంక్లిష్టంగా ఉంటుంది. ఇవి జీవరాసుల ఆహారపు గొలుసుకట్టులో చిట్ట చివరన ఉంటాయి. మాంసాన్ని చీల్చడానికి అనువుగా పెద్ద ముక్కుతో తల నుండి మెడ దాకా ఈకలు లేకుండా ఉంటాయి. దీనికి కారణం ఇవి నేరుగా జంతు చర్మాన్ని చీల్చి లేవు. కాకులు, కుక్కలు వంటి పక్షులు, జంతువులు చనిపోయిన మృతదేహం చర్మానికి రంధ్రం చేశాక మాత్రమే లోపలి మాంసాహారం తినడం సాధ్యమవుతుంది. రంధ్రంలోకి తలను పెట్టి తీసే సమయంలో అవి అడ్డు వస్తాయి, అందుకే ప్రకృతి ఏర్పరిచిన ఒక అనుకూలతో తలకు ఈకలు లేకుండా ఉంటాయి. అంతేకాకుండా తలపు అంటిన రక్తాన్ని ఇతర వ్యర్థాలను శుభ్రం చేసుకోవడం సులభంగా ఉంటుంది. దీనికి తోడు శరీర ఉష్ణోగ్రత నియంత్రించుకోవడం కోసం సైతం రాబ ందుకు ఈ ఏర్పాటు ఉంటుంది. మానవాళికి ఈ పక్షుల వల్ల ఎంతో



ప్రయో జనం ఉన్నది. మరణి ంచిన జీవుల కళేబరాలను ఇవి తినకపోతే దాని వలన అనేక వ్యాధులు ప్రబలి అనేకమంది మానవుడు మృత్యువాత పడే ప్రమాదం ఉంటుంది. ఇవి అంతరించి పోవటానికి 1980 దశకంలో అధిక పాల ఉత్పత్తికై పశువులకు వేసిన ఆక్సిటోసిన్ ఇంజక్షన్లే ప్రదాన కారణం. ఈ ఇంజక్షన్ అవశేషాలు పశువులలో మిగిలిపోయి అవి మరణించిన తర్వాత ఆ కళే బరాలను తినడం వల్ల వీటి మూత్రపిండాలు దెబ్బతిని వేగంగా అంతరించి పోయాయి. మరో వైపు డైక్లోఫినాక్ వాడకం సైతం ఇవి అంతరించిపోవడానికి మరో కారణం. అందుకే ప్రభుత్వం ఆక్సిటోసిన్ ను నిషేధి ంచింది. 1990 లకు ముందు భారత దేశవ్యాప్తంగా ఐదు కోట్ల కు పైగా రాబందులు ఉండగా వ్యాక్సినేషన్ కారణంగా 98 శాతం పక్షులు అంతరించి పోయాయి.

ప్రస్తుతం 5 నుండి 12 వేల లోపు మాత్రమే ఉన్నాయి. దక్షిణ భార తదేశ ంలో రాబందులు దాదా పు అంతరించిపోయాయి. 2010 – 15 ప్రాం తంలో తెలంగాణలోని ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా బెజ్జూర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని పాల రాపు గుట్టలపై వీటిని గుర్తించారు. అప్ప టినుండి ప్రత్యేకంగా సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నారు. దీనికి ముం దు మహారాష్ట్ర మధ్యప్రదేశ్లలో రాబందుల అనువా లను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ జాతి అంతరించిపోవడం వల్ల 2000 – 2005 సంవత్సరాల మధ్య భారత దేశంలో కుక్కలు, ఎలుకలు నుండి సంభవించిన వ్యాధుల కారణ ంగా 5 లక్షలకు పైగా మరణా లు సంభవించాయని అమెరికాలోని వార్విక్ యూనివ ర్సిటీ అంచనా వేసింది. దీనివల్ల దేశానికి 5 లక్షల 79 వేల కోట్ల రూపాయలు నష్టం వాటిలినట్లు యూనివర్సిటీ ప్రక టించింది. రాబందులను పర్షియన్ జాతి దైవా లుగా పరిగణిస్తారు. దక్షిణ అమెరికా లో వీటిని ధైర్యానికి శక్తికి కొలబద్ధగా భావి స్తారు. జీవరాశులన్నింటిలోనూ ఏది కుళ్ళి న మాంసాన్ని తినవు. కేవలం రాబందు మాత్రమే ఆహార గొలుసుకట్టులో అత్యున్న తమైనది. ఇంతటి ప్రాదాన్యత గల పక్షిజా తిని రక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నది.

# గర్భిణులకు మెరుగైన వైద్యం అందాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పటిష్ట కార్యాచరణ
- అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 3(మనం న్యూస్):** జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గర్భిణీ మహిళల వైద్య సేవలపై, గ్రామంలో పారిశుధ్యం పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణి స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. సబ్ సెంటర్ల వారీగా ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని అన్నారు. జిల్లాలో 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్లకు, మెడికల్ అధికారులు, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, గర్భం దాల్చిన మహిళలను గుర్తించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ కావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని, ప్రసవం సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్వాడి కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఎన్.సి.డి. సర్వే లో వచ్చిన ఫలితాల ప్రకారం మందుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని, ఈ మందులను ప్రజలు వాడే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల అధికారులతో సమయాన్ని తీసుకుంటూ మెరుగైన పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించిన కలెక్టర్


**మహబూబాబాద్, అక్టోబర్ 3(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ పట్టణం రజాల్ పెట్, సలార్ తండాలో జరిగే డిజిటల్ సర్వేను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం,14, వార్డు, లలో డిజిటల్ సర్వే జరుగుతోందని, ఇంటింటికి తిరిగి ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయని అన్నారు. ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీ కి డిజిటల్ ఐడి, ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులను ,ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు,మహబూబాబాద్ పట్టణంలో జరిగి



న సర్వే లో స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


## సకాలంలో ప్రభుత్వ సిబ్బంది విధులకు హాజరు కావాలి

- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్
- కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష



**ఖమ్మం, అక్టోబర్ 3 (మనం బ్యూరో):** కలెక్టరేట్ లో కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెకట్రేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాలలో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకొని, సకాలంలో వాటి డిస్పోజల్ కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది ఉదయం 10-30 గంటల వరకు లాగిన్ కావాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని, అదే విధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ ఔట్ తప్పనిసరిగా కావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'విజయ'లో ఘనంగా బతుకమ్మ వేడుక



**కొణిజర్ల, అక్టోబర్ 3(మనం న్యూస్):** స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను పేర్చి, పాట కోలాటలతో, బతుకమ్మ నృత్యాలతో సాంప్రదాయ బద్ధంగా కళాశాల ఆవరణలో నిర్వహించారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పి విజయలక్ష్మి విద్యార్థినులను మహిళా సిబ్బందిని అభినందించారు. వారికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కళాశాలలో చదువుతున్న, పని చేస్తున్న ప్రతి ఒక్క ఫ్యామిలీకి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏఓ ఫరీద్ బాబా వివిధ విభాగాల అధిపతులు ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

- 5 రోజులలో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి
- పి.హెచ్.సిలలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- ముత్తారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, అక్టోబర్ 03(మనం ప్రతినిధి) :** గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి,అక్టోబర్ 03(మనం ప్రతినిధి) :** మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొద లగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అద నపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల ను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవ సర మెన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫి కెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సం బంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచి ంచారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి



**తిరుమలగిరి, అక్టోబర్ 03 (మనం న్యూస్) :** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ చెందిన వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడనే నేపంతో నలుగురు వ్యక్తులు అతనిపై దాడి చేసిన సంఘటన బుధవారం జరిగింది.ఎస్.ఐ.వి. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పీట్ల పరుశరాములు ఇంట్లో పూజలు చేసుకుని బహిర్భూమి వెళ్లి వస్తుండగా కాలనీ చెందిన వేముల యాదమ్మ, రాములు, శంకర్, రాజు లు కలిసి పరుశరాములు ను స్తంభానికి కట్టివేశారని, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరశురాములు ను కట్లువిప్పి స్టేషన్ కు తీసుకొచ్చారు. పరశురాములు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన కాలంలో మూఢనమ్మకాలను ఎవరు నమ్మొద్దని, ఇలాంటి సంఘటనకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్వరలో కాలనీలో మూఢనమ్మకాలపై కళాజాత కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు



**అనంతగిరి, అక్టోబర్ 03 (మనం న్యూస్) :** మండలంలోని అమీనాబాద్ వై జంక్షన్ వద్ద ఇటీవల కాలంలో మిషన్ భగీరథ పైపులైను మార్గమధ్యం గుండా వేయడం జరిగింది గతంలో సీసీ రోడ్డు వేయగా అందులో ఒక ఐరన్ రాడ్ పైకి తేలి ప్రమాదకరంగా ఉన్నది అట్టి విషయంపై గ్రిడ్ ఏఈ కి చరవాణి ద్వారా తెలియపరచిన పట్టించుకోవడంలేదు ఇలా ఉండడం వలన అటుగా వెళుతున్న వాహనదారులు ప్రజలు ఏ క్షణాన ఏం జరుగుతుందో అన్నట్లుగా భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అట్టి విషయంపై స్పందించి ఐరన్ రాడ్డును తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**నలగొండ, అక్టోబర్ 3 (మనం ప్రతినిధి) :** తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో బతుకమ్మ పండుగ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ పరిషత్ మహిళ ఉద్యోగులు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని సత్కరించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, పి.ఎ. సి ఛైర్మన్ అరికెపూడి గాంధీ , విప్ లు రామచంద్రు నాయక్ , ఆది శ్రీనివాస్ , లేజిస్లేచర్ సెక్రెటరీ డా నరసింహా చార్యులు , తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి



- ఇంటి స్థలాల మంజూరులో దళిత గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి
- సంక్షేమ పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలి
- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్
- రాష్ట్ర మహాసభల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చ

**పెద్దపల్లి,అక్టోబర్ 3 (మనం ప్రతినిధి) :** కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం లేదని వెంటనే జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాదులోని బోడుప్పల్ లోని మేకల మల్లేష్ కార్యాలయంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించిన అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ ఇవ్వలేదని జర్నలిస్టులను మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిందని తెలిపారు. అయినప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ మంజూరు చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసినందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆయా పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేసే దళిత గిరిజన జర్నలిస్టులందరికీ మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం పోరాటం చేసిందని రాబోయే రోజుల్లో దళిత గిరిజన సమస్యలపై పోరాటం చేసినందుకు కార్యచరణ రూపొందించేందుకు నవంబరు 10న రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని అందుకు మహాసభల నిర్వహణకు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల కుమారస్వామి, కాదెపురం గంగన్న రాష్ట్ర ముఖ్య సలహాదారులు మేకల మల్లేష్ పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభం

- అదే స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభం

**మంచిర్యాల, 03,అక్టోబర్ (మనం న్యూస్ ):**మంచిర్యాల ఐబీ ప్రాంతంలో బిఆర్ఎస్ హయాం లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు గురువారం కూల్చివేత ప్రోక్లైన్లలతో భారీ పోలీసు బదో బస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభించారు.ఈ ఐబీ ప్రాంతంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణా నికి బదులుగా మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణంకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడం తో తానూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఈ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణంకు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు శంఖుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ,మంచిర్యాల మున్సిపల్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో17 కోట్లతో నూతన భవన నిర్మాణం చేపట్టారు ఈ మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని గోదావరి ఒడ్డున గల ప్రభుత్వ స్థలంలో నిర్మించారు . మూడు ఏళ్ల క్రితం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి రోగులను తరలించారు. 2022 జూలై 13న కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ఆస్పత్రి భవనం పూర్తిగా నీట మునిగింది. దీంతో కొద్ది కాలం పాటు తాత్కాలికంగా మూసివేసి మూడు నెలల అనంతరం శుభ్రపరి చిన తరువాత వినియోగంలోకి తీసుకువచ్చారు. తిరిగి జూలై, 2023 లో కురిసిన భారీ వర్షాలకు భవనం మళ్లీ నీటముగింది. ప్రతిసారీ వరద నీరు వచ్చే అవకాశం ఉండడంతో అప్పటికప్పుడు అందులో చికిత్స పొందుతున్న గర్భిణులు, బాలింతలను అసౌకర్యాల నడుమ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలిస్తూ వస్తున్నారు.



దాంతో గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సంద్ధర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు తనను గెలిపిస్తే ఖచ్చితంగా గోదావరి ఒడ్డున నిర్మించిన మాతా, శిశు ఆసుపత్రిని బిఆరేస్ హయాం లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .రెండు రోజుల క్రితం ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్) స్థానిక ఐబీ ఆవరణలోకి మారనుందని త్వరితగతిన భవనం నిర్మాణం జరిపించి, ప్రస్తుతం ఇక్కడ మాతా, శిశు ఆసుపత్రి వల్ల మహిళలు పడుతున్న అవస్థలు తొలగిపోతాయని అన్నారు. అన్నట్లుగానే ప్రభుత్వం నుంచి అనుమతి , నిధులు మంజూరు కావడం తో ప్రస్తుతం జరుగుతున్న దసరా పండుగ నవరాత్రులను మంచి రోజులు గా భావించి గురువారం ఒక వైపు ఆసుపత్రి నిర్మాణంకు శంఖుస్థాపన, మరో వైపు మంచిర్యాల గోదావరి ఒడ్డున ఉన్న మాతా శిశు ఆసుపత్రి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాల కూల్చివేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు.

# మాతా శిశు ఆసుపత్రి నిర్మించడం చరిత్రాత్మకం



- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
- ఐబీ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

**మంచిర్యాల, అక్టోబర్ 3(మనం న్యూస్) :** మంచిర్యాల నడిబొడ్డున సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి నిర్మించడం వల్ల నాజన్మ చరిత్రాత్మమైందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. గురువారం ఐబీ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణంకు శంఖుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనాన్ని కూల్చివేత చేపట్టారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ, అనాలోచితంగా మాతా, శిశు ఆసుపత్రిని గోదావరి ఒడ్డున నిర్మించి మార్కెట్ ను నడిబొడ్డులో నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. మూడు వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వల్ల మంచిర్యాల జిల్లాతో పాటు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఏడు అంతస్తుల్లో ఆధునీక సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. రెండు అంతస్తులో తక్కువ పేమెంట్ తో ఉన్నత వైద్యం అందిస్తారని తెలిపారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు తొలి విడతగా కేటాయించినట్లు వివరించారు. మిగతా నిధులు దశల వారిగా విడుదల అవుతాయని ఆసుపత్రి నిర్మాణం నిరాటకంగా నిర్ధేశిత గడువులోపు జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే రాల్లవాగు నుంచి లోతట్టు ప్రాంతాలకు వరద బెడద లేకుండా కరకట్ట నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద అంతర్జాతీయ స్థాయి ఫిష్ పాండ్ నిర్మించనున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ ఛైర్మన్ లు ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు తూము నరేష్ ,నియోజకవర్గంలోని నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలి

**వీణవంక, అక్టోబర్ 3(మనంన్యూస్):**గ్రామాల్లో వైద్య వసతులు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండడంలేదు. రోగులకు అవసరమైన ఔషధాలు,రక్తపరీక్షలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు లేకపోవడంతో అనేక వ్యయప్రయాసాలకు ఓర్చి పట్టణాల్లోని ఆసుపత్రుల బాటపడుతు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

## కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

- ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్
- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్




**గోదావరిఖని,అక్టోబర్ 3(మనం న్యూస్):** పోలీస్ అధికారులు,సిబ్బందిలోని ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపారు. లగురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమానికి సిపి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందని, దానిలో భాగంగా కాళేశ్వరం జోన్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ములుగు ఎసిపి రాములు , ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, బీ డి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్

- గాంధీనగర్‌లోని బేడ బుడగ జంగాల కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి
- మొరంపోయడం పట్ల కాలనీ వాసులు ఆనందం



**జమ్మికుంట, అక్టోబర్ 3(మనం న్యూస్):** మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని నానుడి.దానికి తగ్గట్టుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గతంలో హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీకి వెళ్లినప్పుడు అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని ప్రణవ్ కు తెలుపగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించారు.భారీ వర్షాలు కురుసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తం అవుతుందని, ఇన్నాళ్లుగా తమ కాలనీనీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ, సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం చూపిస్తున్న ప్రణవ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కారవిషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఇలాగే కొనసాగి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.కొన్నేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను కూడా మానవతా దృక్పథంతో ప్రణవ్ చేస్తున్నాడని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,బెడ బుడిగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

# నాటు బాంబులు పెట్టి... వన్యప్రాణుల వేట

- ఐదుగురి అరెస్టు.. రిమాండ్
- వివరాలు వెల్లడించిన హుస్నాబాద్ సి.ఐ కొంౘ్ర శ్రీను



**హుస్నాబాద్, అక్టోబర్ 3(మనం న్యూస్) :** నాటు బాంబులను తయారు చేస్తున్న వ్యక్తితో పాటు జంతువులు, వన్యప్రాణులను వేటాడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. గురువారం హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి హుస్నాబాద్ సి.ఐ.కొంౘ్ర శ్రీను వివరాలు వెల్లడించారు. హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్‌లో గుట్ట వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రాల వద్ద వన్యప్రాణుల కోసం నాటుబాంబులు పెట్టారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఎం.డీ.ఖలీం తన గేదేను మేతకు తీసుకెళ్లడంతో ప్రమాదవశాత్తు ఆ నాటుబాంబు పేలడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎమ్.జి.ఎమ్.ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. బాధితుడి సోదరుడు ఎం.డీ.తాజుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. గురువారం మీర్జాపూర్ గ్రామంలోని ఓ ఇంటిలో నాటు బాంబులు ఉన్నాయన్న నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి నాటుబాంబులను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. వాటితో పాటు నాటు బాంబులు తయారు చేస్తున్న పిట్టల స్వామి, బదనపురం (ఎరుకల) తిరుపతి, కందుకూరి (కమ్మరి) భాస్కర్, ఇటిక్యాల సతీష్, శ్రీమంతుల శ్రీనుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. నాటుబాంబులను తయారు చేసినా, విక్రయించినా వన్యప్రాణుల కోసం వ్యవసాయ క్షేత్రాల వద్ద పెట్టిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేష్, కానిస్టేబుల్స్ నరేష్, రాజు, శేఖర్, తదితరులున్నారు.

## డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



- కలెక్టర్ రాహుల్ శర్మ

**హుస్నాబాద్,అక్టోబర్ 3,(మనం న్యూస్):** డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెంలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటీ లోని 22వ వా ర్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఆయ న తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డిఓ మంగిలాల్ ను నియమించామని తెలిపారు. మున్సిపల్, బుర్రకాయలగూడెం లలో జరుగుతున్న సర్వే ప్రక్రియ కు రెండు టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టీము కు ముగ్గురు సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. అవసరం మేరకు సర్వేకు అద నపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియలో కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండానమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ అధికారి బృందాల పనితీరును పర్యవేక్షణ చేయా లని అన్నారు. కుటుంబ గుర్తింపు కోసమేఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కుటుంబంలో ఎంత మంది ఉన్నారు, వారి సమగ్ర వివరాలు నమో దు చేయాలని సూచించారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రం లో ఒక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఎక్కువ కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని అన్నారు. దీంతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందని తెలిపారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా ఫోటోలు తీయాలని అన్నారు. సర్వే బృందాలు కుటుంబాలు సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే బృందాలకు కుటుంబం యొక్క సమగ్ర వివరాలు అందచేయాలని సర్వే ప్రకీయకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు సమాజానికి విలువైనవారు

- ఎమ్మెల్యే సత్యనారాయణ రావ్



**భూపాలపల్లి,అక్టోబర్ 03(మనం న్యూస్) :** వయో వృద్ధులు సమాజానికి ఎంతో విలువైన వారని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు.గురువారం ఐడీఓసీ ఆకార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో కలెక్టర్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవాలు, విజానం యువతకు మార్గనిర్దేశకమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. నేటి సమాజంలో ఉన్నతులుగా ఎదిగిన తరువాత సంతానం తల్లిదండ్రుల ఆలనా, పాలనా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయోవృద్ధును గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ శాఖ పని చేస్తుందని ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు తనకు కానీ సంక్షేమ అధికారికి కానీ పిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నంబర్ 14567 కు పిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం మన బాధ్యతని అన్నారు. వయోవృద్ధుల అనుభవాలు నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. వయోవృద్ధుల అనుభవాలు నేటి తరాలకు అందించాలని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమాన్ని విస్మరిస్తే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు ఆర్డిఓ కు కానీ టోల్ ఫ్రీ నంబర్ కు కానీ పిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ శాఖ ద్వారా అమృత వర్షిణి వయోవృద్ధుల ఆశ్రమానికి టివిని విరాళంగా అందచేశారు.అనంతరం వయోవృద్ధులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్యపిఓ నారాయణరావు,అమృత వర్షిణి వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు శ్యాంప్రసాద్,వయోవృద్ధుల సంఘాలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించద్దు : ఎస్సై పవన్ కుమార్



**మహాదేవపూర్,అక్టోబర్ 3(మనం న్యూస్) :** అసాంఘీకశక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ఎస్సై పవన్ కుమార్ అన్నారు.మండలం లోని రాపెల్లికోటలో గురువారం పోలీస్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రాపెల్లికోట గ్రామంలో పోలీసులు ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.గ్రామంలో ని వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు.నెంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాని కూడలి వద్ద ఎస్సై గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చట్ట విరుద్ధమైన కార్యక్రకలాపాలకు చోటు ఇవ్వద్దని అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని చట్ట విరుద్ధం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిషేధిత గుడుంబా ఎవరు అమ్మవద్దని, యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆశించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు తెలపాలని సూచించారు, గ్రామంలో సిసి కెమెరాలు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, స్థానిక సిబ్బందితో పాటు జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భగౌరీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

**మహాదేవపూర్,అక్టోబర్ 3(మనం న్యూస్) :** గర్భగౌరి శరన్నవరాత్రోత్సవాలు మండల కేంద్రంలో ని తస్సర్ కాలనీ లో గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి ఆలయ పురోహితులు మాడుగుల చంద్రశేఖర శర్మ అధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అమ్మవారి విగ్రహానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజల్లో విగ్రహ దాత పెండ్యాల నరసింహస్వామి పాల్గొన్నారు.అమ్మ వారి విగ్రహాన్ని భాజా బజంత్రీలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొనివెళ్లి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రతిష్టించారు. తొలిరోజున గర్భరక్షాకరి, సంతానప్రధాయిని గర్భగౌరీదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం ఉంటుందని పురోహితులు అన్నారు.శిధిలావస్థలో ఉండి పునర్నిర్మాణానికి నోచుకోకుండా ఉన్న శ్రీ గర్భగౌరీ అమ్మవారి ఆలయ జీర్ణోద్ధరణ చేయుటకై సంకల్పించి,గత మూడు సంవత్సరాలుగా దసరా శరన్నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .శ్రీ గర్భరక్షాంబికా అమ్మవారే గర్భగౌరీదేవి పేరుతో భారతదేశంలో ప్రప్రథమంగా మన గ్రామంలో నిర్మితమవుతుండటం విశేషం అని,ఈ ఆలయ అభివృద్ధికి మీ వంతుగా సహాయ సహకారాలను అందించి,అమ్మవారి అనుగ్రహానికి,కృపకు పాత్రులు కాగలరని భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి సభ్యులు, మోతం వెంకటేశ్వర్లు,మెరుగు నరసింహస్వామి, కారెంగుల బాపురావు,మెరుగు లక్ష్మణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధిహామి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్03(మనం న్యూస్):** ఉపాధిహామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పవన్‌కుమార్ అన్నారు. గురువారం అడివెంల గ్రామంలో 2025-26 సంవత్సరానికి ఉపాధిహామీ పనులపై సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, ఏఈ యాదమ్మ, నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగ తదితరులు పాల్గొన్నారు.

## బూడిదపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**కాటారం,అక్టోబర్ 3(మనం న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని బూడిదిపల్లి లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించి పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావని, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని,దోమతెరలు వాడాలని,దోమల కుట్టకుండా కొట్టకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం మంగళవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఇంటి చుట్టూ ఉన్న మురికిగుంటలను పుడిచి వేయాలని, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో నీటి గుంట లలో మురికినేరు నిలువ ఉన్నట్లయితే అందులో దోమలు పుటీ పెరుగుతాయి.దోమలు పేరగడం వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గునీయ కలర లాంటి వ్యాధులు ప్రబలతాయి కావున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సందర్శించాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయి కావున ఈ సేవలు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలి అని తెలియజేశారు, ఈ శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్వైజర్ సరళ, ఆరోగ్య విస్తరణ అధికార తిరుపతిరెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ టి సమ్మయ్య , ఏఎన్ఎం రజిని, ఆశా కవిత పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభం



**భూపాలపల్లి,కాళేశ్వరం,అక్టోబర్ 03(మనం న్యూస్) :** దక్షిణ కాశీగా వెలుగొందుతున్న కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10-15 గంటల నుండి ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను గణపతి పూజతో ప్రారంభం చేసి ప్రత్యేక పూజలు, నవగ్రహ,రుద్ర, చండీ హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ.మారుతీ, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్ లతో పాటు భక్తులు,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణ మందిరంలో పూజలు



**చిట్యాల,అక్టోబర్ 3 (మనం న్యూస్) :** మండలంలోని నైన్‌పాక లో ఉన్న రామకృష్ణ పరమహంస మందిరం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మదువంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా నవరాత్రులకు సరిపడే అమ్మవారికి చీరెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నరేందర్ స్వామి, కంచర్ల రమేష్, నూక వీరయ్య,నక్క భాస్కర్,నాపాక చైర్మన్ యాదండ్ల రాజయ్య, నక్క రవి,చిన్నాల శ్రీనివాస్,నూక రాజు,మహేష్,శివ,రమేష్,చిన్నాల సాయి,వెంకటేశ్వర్లు,సావటి రవి,గడిపెల్లి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణపై అవగాహన



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 3(మనం న్యూస్):** మాదకద్రవ్యాల నిషేదం, గంజాయి నియంత్రణపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఈర్ల సైదులు(సాయి) మాటాడుతూ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్య, ఆరోగ్యం, ప్రకృతి వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెలిపారు. ఈకార్యక్రమంలో టీం సభ్యులు కాటి నాగరాజు,మాగి శంకర్,గడ్డం ఉదయ్,పాలకుర్తి శ్రీకాంత్,మేడి పల్లి వేణు,పాక ఉపేందర్,గజ్జి మంజుల,సిరిపంగు రాధ,నెమ్మది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామస్తులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి,, శిగ నసీర్‌గౌడ్,విక్రమ్,సతీష్,సమ్మయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కై లైన్ సెలబ్రేషన్ మినీ సినిమా థియేటర్ ప్రారంభం



**కోదాడ, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** పట్టణంలో వెంకటేశ్వర దియేటర్ పక్కవీధి శ్రీనివాస్ నగర్ పాత రిజిస్టర్ కార్యాలయం దగ్గరలో స్కై లైన్ సెలబ్రేషన్ మినీ సినిమా థియేటర్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు కాంగ్రెస్ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం యువత కొంత మంది ఫ్యాషన్ లైఫ్ స్టైల్‌ను అలవాటు చేసుకొని తల్లితండ్రుల మాటలు వినే పరిస్థితి లేదని,యువత ఆనందంగా జరుపుకోవలసిన పుట్టిన రోజు వేడుకలు బైక్ ల పై,బ్రిడ్జిల పై రోడ్ల పై ఇబ్బందిగా వేడుకలు నిర్వహించుకోవడం బాధాకరమని అన్నారు,ఇల వినూత్న చర్యలతో వేడుకలు జరుపుకుంటూ తమ తమ కుటుంబానికి,తల్లితండ్రులకు మరియు బంధువుల ప్రేమకు దూరం అవుతున్నారని, ఎంతో మంది ప్రమాద వశాత్తూ గా విషాదాలకు గురౌతుండటాన్ని అందరూ చూస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో పట్టణాలలో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు గాను ఈవెంట్స్ లకు గాను ఉపయోగ పడేలా పట్టణాలకు ధీటుగా హెచ్ డి క్వాలటి తో డిటిఎస్ సౌండ్ ఏసీ దియటర్ ను కోదాడ పట్టణంలో తీసుకురావడం నేటి తరం పిల్లలకు,యువతకు కుటుంబ సమేతంగా ఆనందాన్ని పంచుకునే అవకాశం కలించినందుకు స్కై లైన్ వారికి అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు డేగ శ్రీధర్,కౌన్సిలర్ యాదగిరి,ధావల్,శోభన్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు తొమ్మిది రకాల వంట సరుకులను అందివ్వాలి



**చండూరు,అక్టోబర్ 3 (మనం న్యూస్) :** రేషన్ కార్డు కలిగి ఉన్న పేద ప్రజలకు ప్రతి నెల రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటుగా చక్కెర, చింతపండు, గోధుమలు, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, వంట నూనె ఇలా తొమ్మిది రకాల వంట సరుకులను అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి తొమ్మిది నెలలు గడిచిపోయిందని, నేటికీ ఒక బియ్యంతోనే సరి పెట్టడం సరికాదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రకాల వంట సరుకులను అందివ్వాలని నల్గొండ జిల్లా మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కోటయ్య గూడెం గ్రామంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి కార్డు పై ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం మూడు కేజీల చొప్పున అందించే సబ్సిడీ గోధుమలను రాష్ట్రమంతటా సప్లై చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేవలం హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో మాత్రమే చాలాకాలంగా గోధుమలు సప్లై చేస్తోందని పేర్కొన్నారు. పట్నం, పల్లె అనే వివక్ష లేకుండా కార్డు కలిగిన పేదవారికి తొమ్మిది రకాల వంట సరుకులను ప్రభుత్వం అందివ్వాలన్నారు.

## కారాగారాల్లో కుల వివక్ష సరికాదు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** జైళ్లలో కులం ఆధారంగా ఖైదీలకు పనులు కేటాయించడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చింది. కులాల ఆధారంగా ఖైదీలను ప్రత్యేక వార్డుల్లో ఉంచడం, పనుల కేటాయింపులోనూ కుల వివక్ష చూపడంపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న పలు రాష్ట్రాల తీరును తప్పుపట్టింది. ఇలాంటి వివక్షను అడ్డుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పేర్కొంది. జైళ్లలో కుల వివక్ష చూపుతున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. కారాగారాల్లో కులం ఆధారంగా ఊడవడం, మురుగు శుభ్రం చేయడం వంటి పనులు అప్పగిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల వారికి మురుగు శుభ్రం చేయడం, ఊడవడం వంటి పనులు చెబుతున్నారని.. అగ్రవర్ణాల వారికి వంట పనులు వంటివి అప్పగిస్తున్నారని తెలిపారు. జైళ్లలో కుల వివక్ష సరికాదని, అది రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం స్పష్టం చేసింది. కుల వివక్షను అడ్డుకోవడంలో రాష్ట్రాలు సానుకూల దృక్పథంతో పనిచేయాలని తీర్పులో స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రాలు జైళ్ల నిబంధనల్లో మార్పులు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అందుకు మూడు నెలల గడువు ఇచ్చింది.

## ఓటర్ల తుది జాబితా విడుదల

### స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయి.

## నాగార్జున సాగర్‌లో డిజిటల్ కార్డుల ప్రక్రియ

**నాగార్జున సాగర్,అక్టోబర్ 3 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పైలాన్ కాలనీ 11వ వార్డులో గురువారం కుటుంబ డిజిటల్ కార్డులపైలట్ ప్రాజెక్టు ప్రక్రియ నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, పెద్దవూర రెవెన్యూ అధికారి పావని సరోజ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వరకు కుటుంబ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రక్రియ చేపట్టనున్నామని రేషన్, ఆరోగ్య సేవలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారానే అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి సంబంధిత అధికారుల బృందాలు క్షేత్రస్థాయి విచారణలో కుటుంబాలను నిర్ధారించి , కొత్త సభ్యులను చేర్చుకుంటూ చనిపోయిన వారి పేర్లను తొలగించడం జరుగుతుందని . కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలు కార్డు వెనుక భాగంలో ప్రచురించబడతాయని కుటుంబ సభ్యుల అంగీకారంతో నే కుటుంబ ఫోటో తీయడం జరుగుతుందని వారు అన్నారు.రోజులో వార్డుకు 30 నుండి 40 ఇళ్ల సర్వే లక్ష్యంగా పైలట్ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ప్రభాకర్,కళ్యాణి,సంధ్యా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మొత్తం సన్నాల సాగే!



**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగులో 58 శాతం సన్న రకాలు పండించారని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.500 ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల సాగు, దిగుబడి మరింత పెరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వంద శాతం సన్న వడ్లు పండించే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్లో డిమాండ్ లేదని, ఎఫ్సీఐ వద్ద కూడా భారీగా దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయని చెప్పారు. అందుకే సన్న రకాల సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాటాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. గత సీజన్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7వేలకుపైగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా ఇంకా ఎక్కడైనా అవసరమని కలెక్టర్లు భావిస్తే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసిందని చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. సన్న వడ్ల సేకరణకు వేర్వేరు కొనుగోలు కేంద్రాలు గానీ, లేదా కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. వాటి సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్‌మాల్ జరిగే ప్రమాదముంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబరు కేటాయించాలని, అక్కడ కొన్న వడ్ల సంచులపైన ఆ నెంబరు తప్పకుండా వేయాలన్నారు. దీంతో ఏదైనా తప్పు జరిగితే ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని అదేశించారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురికాకూడదని, వారి నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును జిల్లా కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి గంటకోసారి కొనుగోలు కేంద్రాలకు వాతావరణ శాఖ సూచనలను చేరవేయాలని, దానికి అనుగుణంగా ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజూ కలెక్టర్లు తమ జిల్లాలో కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ఉదయం కేంద్రాలకు వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పాత పది జిల్లాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. సమస్యలుంటే ఏ రోజుకారోజు పరిష్కరించాలని, పౌర సరఫరాల విభాగంలో 24/7 కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈసారి దిగుబడి వచ్చే 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో ట్రేడర్లు, మిల్లర్లు, కొనేది, రైతులు తమ అవసరాలకు ఉంచుకునే నిల్వలు పక్కన పెడితే 91లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశామన్నారు. అందులో 44 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉంటాయని చెప్పారు. గతంలో వరుసగా బకాయిపడిన డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల చేయొద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారెంటీ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని సూచించారు.

### డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయండి

అన్ని జిల్లాల్లో డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనను 5వ తేదీలోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబరు 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మొత్తం 11,062 మంది ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగలోపు నియామక పత్రాలు అందిస్తామని ప్రకటించారు. ఇప్పటికే 9,090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు.

# రాష్ట్రంలో మరిన్ని మ్యారియట్ హోటల్స్

### ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటుకు ప్లాన్
### హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్
### సీఎం రేవంత్‌తో హోటల్ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** అమెరికా ప్రధాన కేంద్రంగా 141 దేశాల్లో విస్తరించి.. ప్రపంచంలోనే అతిపెద్ద హోటల్ కంపెనీగా ఉన్న మ్యారియట్.. రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైంది. దేశంలోని ప్రధాన నగరాల్లో స్టార్ హోటళ్లు ఏర్పాటు చేసిన ఈ సంస్థ.. రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ హోటళ్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. మ్యారియట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డ్రూ పింటో నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధుల బృందం గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో విస్తరణ ప్రణాళికను కంపెనీ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయబోయే ఏఐ సిటీలో హోటల్ నిర్మాణంపై ఆసక్తిగా ఉన్నామని కంపెనీ తెలిపింది. సీఎంతో భేటీ అనంతరం మ్యారియట్ బృందం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఆ వివరాలను మంత్రి మీడియాకు తెలిపారు. హైదరాబాద్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఆతిథ్య రంగానికి సంబంధించిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ను మ్యారియట్ ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. ఈ కేంద్రం వచ్చే ఏడాది మార్చిలోగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని తెలిపారు. మొదటి దశలో 300 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని చెప్పారు.



### గ్రీన్ ఫార్మా సిటీలో కాలుష్యం ఉండదు..

తాము ఏర్పాటు చేయబోయే ఫార్మా సిటీ పూర్తి పర్యావరణహితంగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అసలు కాలుష్యమే వెలువడని (జీరో పొల్యూషన్) పరిశ్రమలు ఉంటాయని చెప్పారు. కొద్దిపాటి రసాయన వ్యర్థాలు ఉత్పత్తి అయినా.. ఆయా కంపెనీలే ట్రీట్మెంట్ ప్లాంట్లలో శుద్ధి చేస్తాయని వెల్లడించారు. మరో పది రోజుల్లో ఎన్ని ఫార్మా కంపెనీలు వచ్చేది తెలుస్తుందని అన్నారు. ఫార్మా సిటీలో హోటల్స్, విద్యా సంస్థలు, గృహోపకరణాల తయారీ కంపెనీలు, వినోద రంగ సంస్థలు కూడా ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు.

# టిడబ్ల్యూఎస్‌ను మార్కెట్లో విడుదల చేసిన మివి

**హైదరాబాద్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** ప్రముఖ భారతీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి, ఆడియో పరికరాల పరిశ్రమలో మొట్టమొదటిసారిగా సైలెంట్ యాడ్ ఫిల్మ్ 'హియర్ క్లియర్'ను ప్రారంభించింది. ఈ చిత్రం ద్వారా, మివి తమ తాజా ఫ్లాగ్షిప్ టిడబ్ల్యూఎస్, సూపర్ పాడ్స్ ఇమ్మర్సియోతో తదుపరి స్థాయి స్పష్టతకు అప్‌గ్రేడ్ అయ్యేలా వినియోగదారులను ఆకర్షిస్తూ నక్క వలె స్పష్టంగా వినండి అనే సందేశాన్ని ప్రచారం చేస్తుంది. తమ తాజా ఫ్లాగ్షిప్ శ్రేణి టిడబ్ల్యూఎస్ ఇయర్బడ్లు, సూపర్ పాడ్స్‌ను విడుదల చేయటంతో, ప్రీమియం టిడబ్ల్యూఎస్ కేటగిరీలో 10% మార్కెట్ వాటాను సాధించాలని మివి లక్ష్యంగా పెట్టుకుందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ప్రచారం గురించి మివి సహ వ్యవస్థాపకులు మరియు సిఎంఓ, మిధులా దేవభక్తుని, మాట్లాడుతూ.' ఈ యాడ్ ఫిల్మ్ ఇప్పటికే ఉన్న స్థాయికి భిన్నంగా ప్రేక్షకులను అలరిస్తుందని నేను నమ్ముతు న్నాను' అని అన్నారు. మివి యొక్క 'హియర్ క్లియర్' ప్రచారం డాల్బీ ఆడియో ద్వారా ఆధారితమైన సూపర్ పాడ్స్ ఇమ్మర్సియో ద్వారా అసాధారణమైన ధ్వని స్పష్టత మరియు లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది. మును పెన్నడూ వినని సౌండ్ క్లారిటీకి అప్‌గ్రేడ్ అయ్యేలా వినియోగదారులను ప్రోత్సహిస్తుంది సంస్థ ప్రతినిధులు సిఎంఓ, పేర్కొన్నారు. సూపర్ పాడ్స్ ఇమ్మర్సియో, మీ చెవుల్లో థియేటర్ లాంటి ధ్వని కోసం డాల్బీ ఆడియోతో ఓటిటి వీక్షణ కోసం 60 గంటల ప్లేటైమ్ అందిస్తుంది.




## నకిరేకల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

- చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత శ్రీనివాస్



**నకిరేకల్, అక్టోబర్ 03 (మనం న్యూస్):** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉండగా బిఆర్ఎస్ నుండి 11 మంది,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు ఆరుగురు కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒకరు కౌన్సిలర్లుగా గెలుపొందారు.16 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాసం పెట్టడంతో అవిశ్వాసం నెగ్గింది.కొత్త చైర్మన్ ఎన్నిక ఆర్డీవో సమక్షంలో నిర్వహించారు. అనూహ్యంగా 17 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత శ్రీనివాస్ కు మద్దతు తెలపడంతో చైర్మన్ గా చౌగోని రజిత గెలుపొందారు.

## కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే

**మునుగోడు, అక్టోబర్ 03 (మనం న్యూస్):** మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గురువారం రోజున ఆర్డీవో సుబ్రహ్మణ్యం మండల అదీకారులతో కలిసి ప్రభుత్వం చేపట్టిన కుటుంబ గుర్తింపు డిజిటల్ హెల్త్ కార్డుల పైన ఇంటింటా సర్వే చేశారు.ఈ కార్యక్రమంలో. తహసిల్దార్ ఎం నరేందర్, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ నరేష్, ఎంపీడీవో కే పూజ, అర్ ఐ నాగరాజు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో రాణించాలి

- ఈ నెల 8న వాలీబాల్ ఉమ్మడి జిల్లాస్థాయి టోర్నీ ప్రారంభం



**మిర్యాలగూడ ,అక్టోబర్ 03 (మనం న్యూస్) :** క్రీడాకారులు నిరంతరం సాధనతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈనెల 8,9 వ తేదీల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల కరపత్రాలను 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్ తో కలిసి గురువారం స్థానికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడాకారులు టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టోర్నీ నిర్వాహకులు వెంకన్న, మనోహర్, నాగరాజు, భీమేష్, అశోక్, రమేష్, లక్ష్మణ్ మాట్లాడారు. ఈ టోర్నీ వచ్చే జట్లకు రూ. 600 ఎంట్రీ ఫీజు ఉంటుందన్నారు. మొత్తం నాలుగు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ప్రథమ విజేత జట్టుకు రూ. 25 వేలు, చతుర్థ విజేతకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. టోర్నీకి వచ్చే క్రీడాకారులకు భోజన వసతిని కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టోర్నీకి రావాలనుకునే జట్లు 9542265996, 9000222862 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్

మొదటి పేజీతరువాయి...

ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనుంది. తద్వారా దేశీయ నూనెల ఉత్పత్తిని 2.54 కోట్ల టన్నులకు చేర్చనుంది.

### ఆహారభద్రత, వ్యవసాయాభివృద్ధి

సుస్థిర వ్యవసాయం, ఆహార భద్రత సాధించడానికి 'ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కృషోన్నతి యోజన' పథకాల కింద రూ.లక్ష కోట్లు ఖర్చు చేయడానికి క్యాబినెట్ ఆమోదించింది. వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిధిలో ఉన్న కేంద్ర ప్రాయోజిత పథకాలన్నింటినీ ఈ మేరకు హేతుబద్ధం చేయనున్నారు.

### మరాఠీ, బెంగాలీ, అస్సామీ భాషలకు గుర్తింపు

బెంగాలీ, మరాఠీ, అస్సామీ, పాలీ, ప్రాకృత్లను ప్రాచీన భాషలుగా గుర్తిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. మన సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాలను సగర్వంగా ముందుకు తీసుకువెళ్లడం ప్రభుత్వ ఉద్దేశమని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హర్షం వ్యక్తంచేశారు.

– చెన్నై మెట్రో రైలు రెండో దశకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.63,246 కోట్లతో 119 కి.మీ.ల మేర దీనిని చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు కింద మూడు కారిడార్లుగా మొత్తం 128 స్టేషన్లు నిర్మించనున్నారు.

– దేశంలో ప్రధాన ఓడరేవులు, డాక్ లేబర్ బోర్డుల ఉద్యోగులు, కార్మికులకు ఉత్పాదకతతో ముడిపడిన రివార్డు (పీఎల్ఆర్) చెల్లించడంలో ప్రతిపాదించిన మార్పులకు సమ్మతించింది. దీనివల్ల 2020–21 నుంచి 25–26 మధ్య 20,704 మందికి రూ.200 కోట్ల మేర లబ్ధి కలగనుంది.

– అంతర్జాతీయ ఇంధన హబ్లో మన దేశం చేరేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

### ఏడో వేతన సంఘం ప్రకారం బోనస్ ఇవ్వండి : రైల్వే యూనియన్లు

ఆరో వేతన సంఘం సిఫార్సుల ప్రకారం కాకుండా ఏడో సంఘం ప్రకారం పీఎల్బీని ఇవ్వాలని రైల్వే కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఎక్స్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని ప్రారంభించాయి. నెలకు రూ.7,000 జీతాన్నే పరిగణనలో తీసుకుంటుండడం వల్ల గరిష్ఠ బోనస్ రూ.17,951 ఉంటోందని, ప్రస్తుతం అంత తక్కువ నెలవారీ వేతనం ఏ ఉద్యోగికీ లేదని యూనియన్లు గుర్తుచేస్తున్నాయి. ఏడో వేతన సంఘం ప్రకారమైతే ఇది రూ.46,159కి పెరుగుతుందని చెబుతున్నాయి.

## సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

### డిఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్
### 9న నిరసలనకు మందకృష్ణ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్, తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

## గూగుల్ టీవీ శ్రేణిని విడుదల చేసిన అకాయ్ ఇండియా




Akai (100) 254cm

**హైదరాబాద్, అక్టోబర్ 3, మనం న్యూస్ :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లోని ప్రజల అభిరుచులకు సరిపోయేలా టెలివిజన్ మరియు హోమ్-ఎంటర్టైన్మెంట్ టెక్నాలజీలో గణనీయమైన పురోగతిని చూపుతూ అకాయ్ ఇండియా ఈ పండుగ సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెద్ద సైజు టీవీలను విడుదల చేసింది. ఆండ్రాయిడ్ 11తో నడుస్తున్న ఈ సిరీస్లో అధునాతన 4కె క్యూఎల్ఈడి డిస్ప్లే టెక్నాలజీ, డాల్బీ విజన్ మరియు డాల్బీ అట్మాస్ సౌండ్ ఫీచర్లు ఉన్నాయి, ఇవి ప్రీమియం సినిమా లాంటి హోమ్ ఎంటర్టైన్మెంట్ అనుభవాన్ని అందిస్తాయి.

మనం



## ధోనీ కంటే రోహిత్ అత్యుత్తమ సారథి: హర్భజన్ సింగ్



టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కంటే రోహిత్ శర్మ అత్యుత్తమ సారథని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. రోహిత్ శర్మ ఆటగాళ్లతో సన్నిహితంగా ఉంటాడని, ధోనీ మాత్రం అలా కాదని తెలిపాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్భజన్ సింగ్.. రోహిత్, ధోనీ కెప్టెన్సీ మధ్య ఉన్న తేడాను వివరించాడు. 'ధోనీ కంటే రోహిత్ శర్మ కెప్టెన్సీనే నాకిష్టం. ఎందుకంటే రోహిత్ శర్మ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇస్తాడు. వారి దగ్గరకు వెళ్లి మాట్లాడుతాడు. వారికేం కావాలో అడుగుతాడు. అందుకే ఆటగాళ్లంతా రోహిత్ శర్మతో సన్నిహితంగా ఉంటారు. కానీ ధోనీ అలా కాదు. అతని కెప్టెన్సీ శైలి భిన్నంగా ఉంటుంది. ఎవరితోనూ ఏ మాట్లాడడు. బౌలర్ దగ్గరకు వెళ్లి కనీసం ఎలాంటి ఫీల్ కావాలని కూడా అడగడు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలని భావిస్తాడు.' అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. మెగా టోర్నీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని కొనియాడాడు. 'విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. మెగా టోర్నీలు, కీలక ఫైనల్లో ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తాడు. గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 ఫార్మాట్లో పరుగులు ఎలా చేయాలో కోహ్లీకి బాగా తెలుసు. 'అని భజ్జీ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ఆర్సీబీతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సీఎస్కే ఓటమిపాలవ్వడంతో ధోనీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడని, డ్రెస్సింగ్ రూమ్‌కు సమీపంగా ఉన్న టీవీని పగలగొట్టాడని కూడా హర్భజన్ సింగ్ తెలిపాడు. 'సంచలన విజయంతో ఆర్సీబీ సంబరాలు చేసుకుంది. ఈ మ్యాచ్కు నేను కామెంటేటర్‌గా వ్యవహరించాను. మ్యాచ్ అనంతరం ఆర్సీబీ సంబరాలను పై నుంచి చూశాను. ఓవైపు బెంగళూరు ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా.. మరో వైపు సీఎస్కే ఆటగాళ్లు వారికి కరాచలనం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆర్సీబీ ఆటగాళ్లు వారిని పట్టించుకోలేదు. దాంతో అసహనానికి గురైన ధోనీ.. అక్కడి నుంచి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాడు. అలా వెళ్లే క్రమంలో బయట ఉన్న ఓ స్క్రీన్‌ను చేతిలో బలంగా బాదాడు. ప్రతీ ఆటగాడికి భావోద్వేగాలు ఉంటాయి. క్రీడల్లో ఇలాంటి ఘటనలు సహజం.' అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలను సీఎస్కే ఫిజియోథెరపిస్ట్ టామ్మీ సిమ్సెక్ ఖండించాడు. ఫేక్ న్యూస్ అని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు.

# పాక్,బంగ్లా బోణీ

## స్కాట్లాండ్‌పై బంగ్లాదేశ్ గెలుపు
## లంకను చిత్తు చేసిన పాకిస్థాన్
## తొలి రోజే స్పిన్నర్ల హవా
## మహిళల టీ20 ప్రపంచకప్





మహిళల ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ బోణీ కొట్టాయి. ఇరు మ్యాచ్లలోనూ స్పిన్నర్లు పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో ఆసియా జట్లు శుభారంభం చేశాయి. గురువారం షార్జా వేదికగా గ్రూప్-బీలో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లా 16 పరుగుల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో విఫలమైనా ఆ జట్టు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బంగ్లా శుభారంభం చేసింది. ఇక గ్రూప్-ఏలో శ్రీలంకతో తలపడ్డ పాకిస్థాన్ కూడా స్పిన్తో ప్రత్యర్థిని దెబ్బకొట్టి 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. 20 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ సారథి ఫాతిమా సనా బ్యాట్ (30)తో పాటు బంతి (2/10)తోనూ రాణించి ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఛేదనలో లంక కూడా తడబడి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ జట్టులో నీలాక్షి డి సిల్వ (22), విష్మి గుణరత్నె (20) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. సనాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

### బంగ్లా బోణీ:

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. ఆ జట్టులో సోభనా మొస్త్రి (38 బంతుల్లో 36, 2 ఫోర్లు), శాంతి రాణి (32 బంతుల్లో 29, 3 ఫోర్లు) రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో సస్కియ హర్లీ (3/13) ఆకట్టుకుంది. 120 పరుగుల ఛేదనలో స్కాట్లాండ్ 103 పరుగుల వద్దే ఆగిపోయింది. ఓపెనర్ సారా బ్రైస్ (52 బంతుల్లో 49 నాటౌట్, 1 ఫోర్) చివరిదాకా పోరాడినా తన జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయింది. బంగ్లా బౌలర్లు రితూ మోనీ (2/15) మరుఫా అక్తర్ (1/17), నహిదా అక్తర్ (1/19) స్కాట్లాండ్‌ను కట్టడి చేశారు. రితూకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. 2014 టీ20 ప్రపంచకప్లో గెలిచిన తర్వాత ఈ టోర్నీలో బంగ్లాకు పదేండ్ల అనంతరం ఇదే తొలి విజయం కావడం గమనార్హం.

### పాక్‌ను గట్టెక్కించిన స్పిన్నర్లు..

ఈ ఏడాది మహిళల ఆసియా కప్ గెలిచిన ఊపు మీదున్న శ్రీలంకకు ప్రపంచకప్ తొలి మ్యాచ్లోనే షాక్ తగిలింది. ఆ జట్టు బ్యాటర్లు విఫలమైనా బౌలర్లు రాణించడంతో పాక్ గట్టెక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్కు వచ్చిన పాకిస్థాన్కు చమారీ సేన తమ బౌలింగ్‌తో చుక్కలు చూపించింది. చమారి ఆటపట్టు (3/18), సుగందిక (3/19), ప్రబోధని (3/20) తలా మూడు వికెట్ల చొప్పున పడగొట్టారు. పాక్ బ్యాటర్లలో ఫాతిమా సనా ఒక్కతే ఉన్నంతలో మెరుగ్గా ఆడింది. అనంతరం ఛేదనలో లంకేయులు క్రీజులోకి అలా వచ్చి ఇలా వెళ్లారు. పాక్ బౌలర్లలో సదియా ఇక్బాల్ (3/17) మూడు వికెట్లు పడగొట్టగా నష్రా సంధు (2/15), ఒమైమ సొహైల్ (2/17) లంకను కోలుకోనీయకుండా చేశారు.

### సంక్షిప్త స్కోరు

బంగ్లాదేశ్ : 20 ఓవర్లలో 119/7 (సోభనా 36, శాంతి 29, సస్కియ 3/13)

స్కాట్లాండ్ : 20 ఓవర్లలో 103/7 (సారా 49 నాటౌట్, రితూ 2/15)

పాకిస్థాన్ : 20 ఓవర్లలో 116 ఆలౌట్ (ఫాతిమా 30, నిదా 23, చమారి 3/18, సుగందిక 3/19)

శ్రీలంక: 20 ఓవర్లలో 85/9 (విష్మి 20, నీలాక్షి 22, సదియా 3/17, ఫాతిమా 2/10)

## ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా..

- లోగో, మస్కట్ ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి




పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణను స్పోర్టస్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ వేదికగా సీఎం కప్ టోర్నీ ప్రారంభ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా టోర్నీ లోగోతో పాటు మస్కట్ (నీలమణి)ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ క్రీడాటోర్నీలకు వేదికగా మారుస్తాం. ఇటీవలి పారిస్ ఒలింపిక్స్‌లో నిరాశపరిచినా.. 2028 ఒలింపిక్స్‌లో కచ్చితంగా తెలంగాణ నుంచి పతకాలు సాధించాలి. అందుకోసం ప్రతిభ కల్గిన ప్లేయర్లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి ప్రపంచ విజేతగా నిలిచిన నిఖత్ జరీన్ మీకు ఆదర్శం. యువత వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లాలి. అన్ని మతాలకు ఏకైక వేదిక క్రీడా మైదానం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, క్రీడాసలహాదారు జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభిమన్యు శతకం

లక్నో: ఇరానీ కప్‌లో రంజీ చాంపియన్ ముంబై జట్టు సాధించిన భారీ స్కోరు (537)కు రెస్టాఫ్ ఇండియా (ఆర్వోఐ) కూడా దీటుగా బదులిస్తోంది. లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా ఆ జట్టు 74 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ (212 బంతుల్లో 151 నాటౌట్, 12 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో మెరిశాడు. ఇషాన్ కిషన్ (38) ఫర్వాలేదనిపించగా వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (30 బ్యాటింగ్ ) నిలకడగా ఆడుతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆర్వోఐ ఇంకా 248 పరుగులు వెనుకబడి ఉంది. అంతకు ముందు ఓవ్నట్ స్కోరు 536/9తో మూడో రోజు ఆట ప్రారంభించిన ముంబై ఒక్క పరుగు మాత్రమే జతచేసి ఆలౌట్ అయింది.


## నా పేరు ఎందుకు తీస్తున్నారు..?



ప్రస్తుతం టాలీవుడ్‌లో తీవ్ర చర్చకు దారి తీసిన తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై యావత్ ఇండస్ట్రీ నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ బాధ్యతగల పదవిలో ఉన్న మహిళా మంత్రి సినిమా వ్యక్తుల వ్యక్తిగత జీవితాలను రాజకీయాల కోసం వాడటం ఏమిటని పలువురు నెట్టింట విమర్శలు చేస్తున్నారు. అటు సోషల్ మీడియాలోనూ కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర ట్రోలింగ్ జరుగుతోంది. ఈ క్రమంలో మరో హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఈ కామెంట్స్‌పై స్పందించింది. తెలుగు సినిమా పరిశ్రమలోని మహిళలపట్ల రాజకీయ నేతలు చేస్తున్న నిరాధారమైన వ్యాఖ్యలు నిజంగా కలిచివేస్తున్నాయని.. సాటి మహిళా మంత్రి కూడా సినిమా రంగంలోని మహిళలపై ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం నిజంగా హేయమైన చర్యగా భావిస్తున్నానని ఆమె పేర్కొంది. సినిమా రంగానికి చెందిన తాము డిగ్నిటీ మెయింటెయిన్ చేసేందుకు చాలా సైలెంట్‌గా ఉంటామని.. అయితే తమ మౌనాన్ని చేతగానితనంగా భావించొద్దని రకుల్ ఈ సందర్భంగా తెలిపింది. తనకు ఎలాంటి రాజకీయ పార్టీతోగాని, రాజకీయ నేతలతో కాని సంబంధం లేకున్నా తన పేరును తీసుకొస్తున్నందుకు చాలా బాధగా ఉందని రకుల్ తెలిపింది. తన పేరును రాజకీయాల్లోకి లాగొద్దని ఆమె ఈ సందర్భంగా కోరింది. మీకు నచ్చిన కథను సినిమా వారిపై రుద్ది ప్రజల్లోకి అసత్య ప్రచారాలను తీసుకెళ్లొద్దని రకుల్ ఈ సందర్భంగా తన ఎక్స్ వేదికలో పోస్ట్ చేసింది.

రకుల్ ప్రీత్ సింగ్

## సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా



SLMM-2171/24 03-10-2024

IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS FOR EXCISE AT NAMPALLY, HYDERABAD

C.C. No. OF 2024

BETWEEN:
**Shri. Nagarjuna Akkineni,**
S/o. Akkineni Nageswara Rao,
aged about 65 years, Occ: Actor/Business,
R/o. Plot No.959-A, Road No.48,
Jubilee Hills, Film Nagar Road,
Shaikpet, Hyderabad – 500033,
Telangana.

... Complainant

AND

**Smt. Konda Surekha,**
W/o. Konda Muralidhar Rao,
Aged about 59 years, Occ: Minister,
R/o. H. No. 1-2, Vanchanagiri Village,
Geesugonda Mandal, Warangal District, 506 330.


... Accused

1. DATE OF OFFENCE : 02.10.2024
2. PLACE OF OFFENCE : Bapu Ghat, Langar Houz
3. NAME OF POLICE STATION : P.S. Langar Houz
4. NATURE OF OFFENCE : U/s 356 B.N.S
5. WITNESSES : 1. Complainant
   2. Yarlagadda Supriya, D/o. Yarlagadda Surendra, aged about 48 years, R/o. Plot No.102/A, Chiranjeevi Blood Bank, Jubilee Hills Check Post Shaikpet, Hyderabad-500033.
   3. Venkateshwar Metla, C/o. M Narsimhu, aged about 60 years, R/o. Flat No.304, 3rd Floor, 6-3-596/77/10/3/A & B, Tirumala Gardens, Road No.1, Rangaraju Lane, Banjara Hills, Khairatabad, Hyderabad - 500034

1

తెలంగాణ మహిళా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎలాంటి దుమారం రేపాయో మనం చూస్తున్నాం. నాగచైతన్య, సమంత విడాకులపై ఆమె చేసిన తీవ్ర ఆరోపణలకు యావత్ తెలుగు ఇండస్ట్రీ ఒక్క తాటిపైకి వచ్చి ఆమెపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సదరు మంత్రి సమంత గురించి ఎలాంటి తాను ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయలేదని, కేవలం రాజకీయ కోణంలోనే చేశానని, అయితే ఆమె చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉంటే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా మంత్రి సోషల్ మీడియాలో తెలిపింది. కానీ, ఆమె చేసిన వ్యాఖ్యలకు అక్కినేని కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ పరువును బజారుకు లాగిన మంత్రి కొండా సురేఖపై అక్కినేని నాగార్జున తాజాగా కోర్టును ఆశ్రయించారు. తమ కుటుంబం కొన్నేళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలా పరువుప్రతిష్టలతో ఉందని, ఇప్పుడు ఇలా ఓ రాజకీయ నేత తమ కుటుంబంపై నిరాధారమైన కామెంట్స్ చేయడంపట్ల వారి ప్రతిష్టకు భంగం వాటిల్లిందంటూ నాగార్జున కోర్టులో పరువు నష్టం దావా వేశాడు. నాంపల్లి కోర్టులో ఈ మేరకు కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశాడు నాగార్జున. తన కుటుంబం గౌరవాన్ని, ప్రతిష్టను కొండా సురేఖ దెబ్బ తీశారని నాగార్జున కేసు వేశారు. ఇక ఈ పిటీషన్‌పై కోర్టు శుక్రవారం రోజున విచారణ చేపట్టనుంది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు చిలిచిలికి గాలివానలా మారడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## నేరుగా ఓటీటీలో విడుదల?



'భారతీయుడు 3' నేరుగా ఓటీటీలో విడుదల కానుందా? అవుననే అంటున్నాయి తమిళ సినీ పరిశ్రమ వర్గాలు. ఆ దిశగానే ప్రముఖ ఓటీటీ సంస్థతో చిత్ర బృందం సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. కమల్‌హాసన్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. విజయవంతమైన 'భారతీయుడు'కి కొనసాగింపుగా రెండు, మూడు భాగాల్ని తెరకెక్కించారు. ఈ ఏడాది జులైలో విడుదలైన 'భారతీయుడు 2' ప్రేక్షకాదరణ పొందలేదు. దాంతో మూడో భాగం సినిమా థియేట్రికల్ వ్యాపారానికి సమస్యలు ఎదురవుతున్నాయి. అది దృష్టిలో ఉంచుకునే చిత్రబృందం మూడో భాగాన్ని నేరుగా ఓటీటీలో విడుదల చేయడంపై దృష్టి పెట్టినట్టు సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కమల్‌తోపాటు, సిద్ధార్థ్, కాజల్, రకుల్‌ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్ తదితరులు నటించారు.

## ఎన్టీఆర్ అభిమానులకు గుడ్‌న్యూస్..




ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఫస్ట్ రోజే రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.243 కోట్ల వసూళ్లను సాధించింది. అయితే ఆదివారం వీకెండ్‌తో రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిత్రం. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.393 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్రేక్ ఈవెన్‌ను కూడా కంప్లీట్ చేసుకుంది. అయితే ఈ సినిమా నుంచి దావూదీ అనే సాంగ్ను చిత్రయూనిట్ తొలగించిన విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ పాటను థియేటర్‌లో చూద్దాం అనుకున్న ప్రేక్షకులకు నిరాశే ఎదురైంది. అయితే తాజాగా అభిమానులకు గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ పాటను థియేట్రికల్ వెర్షన్‌లో నేటి నుంచి జత చేయబోతున్నట్లు ప్రకటించారు. చాలా రోజుల తర్వాత తారక్ సోలోగా రావడంతో ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. యువసుధా ఆర్ట్స్ పతకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**